# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 31 ❖ Issue - 8 ❖ October 2024



**మీ జీవితం ప్రేమ, ఆనందం, విజయంతో నిండి ఉండాలని**
**అడ్డంకులను అధిగమించే శక్తి, ధర్మమార్గాన్ని అనుసరించే ధైర్యం ఇవ్వాలని**
**జీవితంలో సరైన మార్గాన్ని అనుసరించడానికి మీకు బలం, సంకల్పం లభించాలని కోరుకుంటూ**
**తానా కుటుంబసభ్యులు అందరికీ విజయదశమి శుభాకాంక్షలు!**



# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-31 Issue-8
October 2024

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**
703-371-5029; evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; lachowdary@yahoo.com

*Secretary*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Joint Secretary*
**Venkat Koganti**
(848) 203-2118; venkatkoganti@yahoo.com

*Joint Treasurer*
**Sunil Pantra**
(248) 469-2349; pantrasunil@gmail.com

*Community Services Coordinator*
**Lokesh Konidala**
(469) 585-9064; K.lokesh@outlook.com

*Cultural Services Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
630 776 9394; umakatiki2@gmail.com

*Women Services Coordinator*
**Sohini Ayinala**
678-361-7574; sayinala@gmail.com

*International Coordinator*
**Tagore Mallineni**
314 435 5584; tagore.mallineni@gmail.com

*Sports Coordinator*
**Nagamalleswara Panchumarthy**
6037241437; npanchumarthi@gmail.com

*Councilor-at-large*
**Sateesh Kommana**
214-554-2355; sateesh@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
(404) 290-2076; srinikodali@hotmail.com

*Chairman, Foundation*
**Sasikanth Vallepalli**
(508)329-2217; kant2@outlook.com

*Regional Coordinators*

**Rajesh Yarlagadda**
Appalachian
**Sateesh Chinta**
Capital
**Paramesh Devineni**
DFW
**Venkateswara Rao Singu**
Mid-Atlantic
**Sriharsha Garikapati**
Midwest
**Krishnaprasad Sompally**
New England
**Ramakrishna Vasireddy**
New Jersey
**Deepika Sammeta**
New York
**Neelima Manne**
North
**Sriman N Yarlagadda**
North Central
**Suresh Patibandla**
North West
**Venkat Adusumilli**
Northern California
**Sivalingaprasad Chava**
Ohio Valley
**Sekhar Kolla**
Rocky Mountains
**Imesh Chandra Gutta**
South Central
**Madhukara B. Yarlagadda**
South East
**Sumanth Pusuluri**
South West
**Hemakumar Gotti**
Southern California




ముఖచిత్రం: రతన్ టాటా
చిత్రకారుడు: గిరిధర్ అరసవెల్లి


**వరద సహాయ కార్యక్రమాల్లో తానా ఫౌండేషన్** 14





**తానా ఫౌండేషన్ వైద్య శిబిరం** 21

**తానా మిడ్ అట్లాంటిక్ వన భోజనాలు** 22





**వరద బాధితుల కోసం న్యూయార్క్‌లో తానా ఆట పాట** 24

**ఫిలడెల్ఫియాలో తానా లేడీస్ నైట్** 26




## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
తానా ఫౌండేషన్-అక్షయపాత్ర
నిత్యావసర వస్తువుల పంపిణీ ... 14
పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ ... 15
వెయ్యి దుప్పట్లు, టవల్స్ పంపిణీ ... 16
Andhra Flood Relief Activity ... 16
ఖమ్మం జిల్లాలో వరద బాధితులకు చేయూత ... 17
బాలికలకు సైకిళ్ల పంపిణీ ... 18
యాభై మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ... 20
వరద బాధితులకు తానా యువ వలంటీర్ల విరాళం ... 23
Mid-Atlantic Scholarship Program ... 28
Mid-Atlantic Tennis Doubles ... 29
మిడ్ అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్ ... 30
తానా మెగా క్రికెట్ టోర్నమెంట్ ... 32
తానా టి7 ఉమెన్స్ క్రికెట్ టోర్నమెంట్ ... 34
తానా టి7 కిడ్స్ క్రికెట్ టోర్నమెంట్ ... 36
తానా కళాశాల పరీక్షలు విజయవంతం ... 38
సీరియల్ - వెన్నెల్లో ఆడపిల్ల
- యండమూరి వీరేంద్రనాథ్ ... 40
కవిత - వాన రాదారుల్లో - బండ్ల మాధవరావు ... 47
వంశీ గుర్తుకొస్తున్నాయి - స్వరకల్పన-1 ... 48
తానా బాలల నవలల పోటీ ప్రకటన ... 57
కథ 2023 ఆవిష్కరణ విశేషాలు ... 58
కథ - మానవత - ఆర్.వి. రామారావు ... 60
జ్ఞాపకాలు - వలియకళ్లన్ - ఎ. జగన్నాథ శర్మ ... 65
50 నాటౌట్... అన్‌స్టాపబుల్ బాలయ్య
- జలపతి & శ్రీ అట్లూరి ... 68



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ అందరికీ నమస్కారం. దసరా, దీపావళి శుభాకాంక్షలు.

క్రితం నెల సంచిక ఆలస్యమయ్యి, ఈ నెల సంచికగా రూపుదిద్దుకుంది. క్షంతవ్యులం.

"ఒక మనిషి బాధ్యత తన నుండి కుటుంబానికీ, కుటుంబం నుండి సమాజానికీ, అటునుండి దేశానికీ ఒక కర్తవ్యంలా ప్రవహించాలి. అప్పుడే ఆ దేశం ప్రగతిపథం వైపు పయనిస్తుంది. జీవితంలో వ్యాపారం భాగం కావాలి కానీ, వ్యాపారమే జీవితం కాకూడదు. అదే దృక్పథంతో టాటా కంపెనీ నడిపాము. అది ముడిసరుకుల వ్యాపారమైనా, వాహనాల వ్యాపారమైనా, సాఫ్ట్‌వేర్ కంపెనీ అయినా అందరి భాగస్వామ్యంతో అవి నడిచాయి. సామాజిక విలువలతోనే వ్యాపారం చేసాము"-- అంటారు రతన టాటా.

ప్రతీ ధనవంతుడూ తమ ఆస్తిని అందరికీ దానధర్మాలు చేయనవసరం లేదు. కానీ పదిమందికి జీవనోపాధి కల్పిస్తే అందరూ సంతోషంగా జీవిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడగలరు. టాటా సంస్థ భారతదేశానికి కోహినీర్ వజ్రం. గత ఏభయ్యేళ్లకు పైగా జనజీవనస్రవంతిలో భాగం అయిపోయింది.

దేశసేవ అంటూ వేరే ఉండదు-- మన పని మనం చేసుకుంటూ, నీతిగా, నిజాయితీగా బ్రతకడం మించిన దేశ సేవ ఏముంటుంది? దశాబ్దాలుగా వివిధ పరిశ్రమలు పెట్టి, ప్రజలకి జీవనోపాధి కల్పించడాన్ని మించిన దేశసేవ ఏముంటుంది?

సమాజంలో రాజకీయనాయకులకీ, సినిమానటులకీ ఉన్న విలువ వ్యాపారస్తులకుండదు. వాళ్లెంత నిజాయితీగా వ్యాపారం చేసినా వారిని దోపిడిదారుల క్రిందే లెక్కకడతారు కొందరు.

భారతదేశ కీర్తి కిరీటంలో టాటా కంపెనీ ఒక కలికితురాయి. భారతదేశ ప్రగతికి టాటా కంపెనీ తమ వంతు బాధ్యత నిర్వహించింది, నిర్వహిస్తుంది.

ఇలాంటి వారిని తలుచుకొని మనమందరం గర్వపడాలి.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**Telugu Association of North America**

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits







## Car Rentals

### Enterprise and National Car Rental

Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
*President*

తానా కార్యవర్గం, సభ్యులూ అందరి తరుపునా తానాపత్రిక పాఠకులందరికీ దసరా, బతుకమ్మ, దీపావళి శుభాకాంక్షలు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా మనమందరమూ జరుపుకునే పండుగలు దసరా, బతుకమ్మా, దీపావళి. అమెరికాలో నివసించే తెలుగువారందరికీ ఈ పండగల సందర్భంగా శుభాకాంక్షలు. మీ మీ కుటుంబాలతో అందరూ సంతోషంగా, ఆనందంగా ఈ పండగలు జరుపుకోవాలని తానా తరపున ఆశిస్తున్నాము.

అమెరికాలో దీపావళి పండగని పలు రాష్ట్రాల్లో ప్రత్యేక దినంగా ప్రకటించారు. తెలుగువారే కాదు, భారతీయులందరూ ఎంతో వైభవంగా జరుపుకునే పండుగలు ఇవి.

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల తీవ్ర వర్షాలూ, వరదలూ సంభవించి ఎంతో నష్టం వాటిల్లింది. జనజీవనం స్థంభించింది. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో తానా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలలో భాగంగా నిత్యావసర వస్తువుల కిట్స్, ఆహారపదార్థాల వితరణ కార్యక్రమాలని తానా తరపున నిర్వహించాము.

అలాగే అమెరికాలో పలు రాష్ట్రాలలో తానా తరపున బతుకమ్మ పండుగ సంబరాలు, వివిధ కార్యక్రమాలూ నిర్వహించాము.

ఇవి కాకుండా స్త్రీల కార్యక్రమాలూ, ఆటల పోటీలు వంటివి కూడా పలు నగరాలలో నిర్వహించ డానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ పండగ పర్వదినాల సందర్భంగా మీరందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆశిస్తూ...

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Naren Kodali**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Secretary*



**Bharath Maddineni**
*Treasurer*



**Venkat Koganti**
*Joint Secretary*



**Sunil Pantra**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Community Service Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Sateesh Kommana**
*Councilor-at-Large*



**Tagore Mallineni**
*International Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Sports Coordinator*



**Dr. Nagendra Srinivas Kodali**
*BOD Chair (Ex Officio)*



**Sasikanth Vallepalli**
*Foundation Chair (Ex Officio)*

# REGIONAL COORDINATORS



**Rajesh Yarlagadda**
*Appalachian*



**Sateesh Chinta**
*Capital*



**Paramesh Devineni**
*DFW*



**Venkateswara Rao Singu**
*Mid-Atlantic*



**Sriharsha Garikapati**
*Midwest*



**Krishna Prasad Sompally**
*New England*



**Ramakrishna Vasireddy**
*New Jersey*



**Deepika Sammeta**
*New York*



**Neelima Manne**
*North*



**Sriman N Yarlagadda**
*North Central*



**Suresh Patibandla**
*North West*



**Venkat Adusumalli**
*Northern California*



**Sivalinga Prasad Chava**
*Ohio Valley*



**Sekhar Kolla**
*Rocky Mountains*



**Madhukara B Yarlagadda**
*South East*



**Emesh Gutta**
*South Central*



**Sumanth Pusuluri**
*South West*



**Hemakumar Gotti**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025


**Dr. Nagendra Srinivas Kodali**
*Chairman*


**Lakshmi Devineni**
*Secretary*


**Janardhan Nimmalapudi**
*Treasurer*


**Srinivas Lavu**
*Director*


**Ravi Potluri**
*Director*


**Malli Vemana**
*Director*


**Hema C Kanuru**
*Director*


**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*


**Naren Kodali**
*Ex Officio Member*
*Executive Vice President, EC*


**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President*


**Venkata (Raja) Kasukurthi**
*Ex-Officio Member*
*Secretary, EC*


**Bharath Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, EC*


**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*


**Vidyadhar Garapati**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*


**Vinay Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2023-2025



**Sasikanth Vallepalli**
*Chairman*



**Vidyadhar Garapati**
*Secretary*



**Vinay Maddineni**
*Treasurer*



**Kiran Gogineni**
*Joint Treasurer*



**Ramakrishna Chowdary Allu**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivasa Kukatla**
*Trustee*



**Raja Surapaneni**
*Trustee*



**Srinivas Yenduri**
*Trustee*



**Srinivas Oruganti**
*Trustee*



**Purushotham C Gude**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Sridhar Gottipati**
*Trustee*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:_____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**



## URGENT APPEAL

# SUPPORT FLOOD VICTIMS





## Andhra Pradesh and Telangana



## Dear Community

Recent floods have devastated Andhra Pradesh and Telangana, leaving families displaced and in need. Your donation can provide emergency aid, medical assistance, and aid in rebuilding efforts. Every contribution matters.

**To donate:**
**Andhra Pradesh: https://tana.org/donation/tana/94**
**Telangana: https://tana.org/donation/tana/95**

Your support can make a difference. Together, let's help these communities recover.
All TANA donations are tax-exempt under 501(c)(3)
**Thank You all the donors who donated so far for this cause.**



**Donors List:**
**AP: https://tana.org/projects/ap-flood-relief-help**
**TG: https://tana.org/projects/tg-flood-relief-help**

# TANA FOUNDATION

*"To Share, To Care and to Serve the Needy"*

# వరద సహాయ కార్యక్రమాల్లో తానా ఫౌండేషన్

## తానా ఫౌండేషన్ - అక్షయపాత్ర నిత్యావసర వస్తువుల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), అక్షయపాత్ర సంయుక్తంగా వరద బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసాయి. ఒక్కో కుటుంబానికి 5 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక ఆయిల్ పాకెట్, ఉప్పు, 1/2 కేజీ పుట్నాలపప్పు, 1/2 కేజీ వేరుశెనగ గుళ్లు, 100 గ్రా.ల సాంబార్ పౌడర్, 100 గ్రా. పసుపు, కారం, ఒక కండువా చొప్పున నిత్యావసర వస్తువులను ప్యాక్ చేసి, అందించారు.



## ఎలప్రోలు గ్రామంలో నిత్యావసర వస్తువుల పంపిణి

తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు వరద బాధితులకు అవసరమైన నిత్యావసర వస్తువులను, ఇతర సహాయాన్ని అందించారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీం పట్నం మండలంలోని ఎలప్రోలు గ్రామంలో వరద బాధితులకు అవసరమైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. దాదాపు 1645 బాక్సలలో నిత్యావసర వస్తువులను ప్యాక్ చేయించి అందరికీ అందజేశారు.





# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకున్న పారిశుద్ధ్య కార్మికులకు తానా ఫౌండేషన్ సహకారంతో విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పర్యవేక్షణలో బిజెపి స్టేట్ మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణం ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, నాగేశ్వరరావు, రాజమండ్రి ఎం.పి. దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు.












# వెయ్యి దుప్పట్లు, టవల్స్ పంపిణీ

విజయవాడ వరదలో చిక్కుకున్న ప్రజలకి సహాయార్థం మంత్రి కొలుసు పార్థసారథి సూచన మేరకు వెయ్యి దుప్పట్లు, వెయ్యి టవల్స్ తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి, సెక్రటరీ రాజ కసుకుర్తి, సభ్యులు గోగినేని కార్తీక్ సమకూర్చారు. సుంకోళ్ల గ్రామం ఆధ్వర్యంలో 100 రైస్ బాగ్స్ విజయవాడ తరలించారు, ఇవి మంత్రి సారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ విజయవాడ కృష్ణ లంక ఏరియాలో పంపిణీ చేశారు. ❀










# Andhra Flood Relief Activity

TANA Foundation response to flood affected villages in K.Kothapalem, Bobbarlaka, Varpu, Edlalanka etc villages in Krishna district. Distributed groceries to 200 flood affected families. Around Avanigadda. Distributed 200 kits of dry grocery boxes to flood affected people.












Also successfully distributed 10000 packages in Vijayawada surroundings which includes Milk, Water, Bread and Yogurt and distributed 2000 packages containing Rice, Bananas and some vegetables. Distributed 10000 Food boxes/day on September 3rd and 4th in Vijayawada surrounding flood affected areas.






## ఖమ్మం జిల్లాలో వరద బాధితులకు తానా చేయూత

ఇటీవల తుఫాను వరద తాకిడికి గురై నష్టపోయిన ఖమ్మం రూరల్ మండలం ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు తానా ఫౌండేషన్ సభ్యులు చేయూత అందించారు. పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిచి నిత్యావసర సరుకులు, దుప్పట్లను పంపిణీ చేశారు.








# తానా ఫౌండేషన్ సహాయం.... బాలికలకు సైకిళ్ళ పంపిణీ
# స్కూళ్ళ బెంచీల మరమ్మతులకు 2 లక్షల విరాళం

ఖమ్మం శాంతి నగర్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదరణ పథకం కింద బాలికలకు సైకిళ్లు పంపిణీ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డాన్ బస్కో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సునీత కాట్రగడ్డ స్మారకార్థం రాలేకి చెందిన ప్రశాంత్ కాట్రగడ్డ డోనర్‌గా వ్యవహరించారు. తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి ఆధ్వర్యంలో కో ఆర్డినేటర్ భక్త బల్లా నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా శశికాంత్ వల్లేపల్లి మాట్లాడుతూ, ఫౌండేషన్ తరపున వివిధ కార్యక్రమాలను చేస్తున్నామని, ఆదరణ పథకం కింద ప్రస్తుతం 60 మంది బాలికలకు సైకిళ్లను అందజేస్తున్నామని చెప్పారు. స్థానిక జలగం నగర్ ఉన్నత పాఠశాల పరిధిలో 200 మంది వరదబాధిత విద్యార్థుల కుటుంబాలకు కూడా తానా ఫౌండేషన్ ఇటీవల సహాయం అందించిన సంగతి తెలిసిందే. తాజాగా వరదల కారణంగా కొన్ని స్కూళ్లలో బెంచీలు, కుర్చీలు వంటి సామాగ్రికి తీవ్ర నష్టం కలిగింది. వీటికి తగిన చర్యలు చేపట్టవలసిందిగా యువ నాయకులు తుమ్మల యుగంధర్ సూచన చేయగా వీటి మరమ్మతులకోసం ఫౌండేషన్ తరపున 2 లక్షల రూపాయలను ఆయా స్కూళ్లకు విరాళంగా శశికాంత్ వల్లేపల్లి రెండు లక్షల రూపాయల చెక్‌ను ఖమ్మం అర్బన్ విద్యాధికారి రాములుగారికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో యువనాయకులు తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఖమ్మంలో ఉన్న అన్ని ప్రభుత్వ విద్యాలయాలకు మరింత అభివృద్ధిలోకి తీసుకెళతామని తెలియజేస్తూ, తానా ఫౌండేషన్ తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమైనవని అంటూ, ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి, తానా ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు, ఇసి టీమ్‌ను అభినందించారు.

ఈ కార్యక్రమానికి సహకరించిన సహస్ర మినిస్ట్రీస్ అధ్యక్షులు లాల్ బహదూర్ శాస్త్రికి, తానా ప్రెసిడెంట్











నిరంజన్ శృంగవరపుకు, భక్తభల్లాకు, శశికాంత్ వల్లేపల్లికి బాలికలు, వారి తల్లితండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

స్కూల్ బెంచ్‌కు విరాళం అందించినందుకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తానా ఫౌండేషన్‌కు ధన్యవాదాలు చెప్పారు.

ఈ కార్యక్రమంలో డా. కూరపాటి ప్రదీప్, ఎంఇఓ రాములు, ఎన్నారై ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వర్‌రావు, పసుమర్తి రంగారావు, గడ్డం వేంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్ ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు ❁

# యాభై మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా పుల్లడిగుంటలో అక్టోబర్ 8వ తేదీన 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అంద చేశారు. దాదాపు 5 లక్షల రూపాయల విలువైన ఈ స్కాలర్‌షిప్‌లను వెంకట్ జిల్లెళ్లమూడి స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందచేసే అవకాశం ఇచ్చినందుకు తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి, అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, కో ఆర్డినేటర్ శ్రీకాంత్ పోలవరపులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పుటూరి చినరాములు పర్యవేక్షించగా, బండి నాగేశ్వరరావు నిర్వహించారు. స్కాలర్‌షిప్స్ అందుకున్న విద్యార్థులు, వారి తల్లి తండ్రులు తానాకు ధన్యవాదాలు తెలియజేశారు.









# తానా ఫౌండేషన్ 8వ వైద్యశిబిరం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అక్టోబర్ 6వ తేదీన తానా ఫౌండేషన్ మరియు స్వేచ్ఛ సంయుక్తంగా నిర్వహించిన మెగా వైద్యశిబిరంలో 550 మందికి పైగా పేదలకు ఉచితంగా వైద్య సేవలందించారు. ప్రతి నెల మొదటి ఆదివారం ఉచిత మెడికల్ క్యాంప్ రెగ్యులర్‌గా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తానా ఫౌండేషన్ ఈ క్యాంప్ నిర్వహణకు సహకరించడం ఇది 8వ సారి. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ ప్రసాద్ నల్లూరి స్పాన్సరుగా వ్యవహరించారు.










# ఉత్సాహంగా తానా మిడ్-అట్లాంటిక్ వనభోజనాలు

తానా మిడ్-అట్లాంటిక్ ఆధ్వర్యంలో ఫిలడెల్ఫియా వేదికగా వనభోజనాలు (పిక్నిక్) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డెలవేర్, హ్యారిస్‌బర్గ్, అలెన్‌టౌన్, పిట్స్‌బర్గ్ ప్రాంతాల నుంచి 2 వేల మందికిపైగా తెలుగువారు హాజరయ్యారు. అంతా కలిసి భోజనాలు చేసి సరదాగా గడిపారు. మిడ్-అట్లాంటిక్ రీజనల్ రిప్రజంటేటివ్ వెంకట్ సింగు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి, సతీష్ తుమ్మల, సునీల్ కోగంటి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తానా సెక్రటరీ రాజా కసుకుర్తి, ఇతర తానా లీడర్లు కూడా ఈ వనభోజనాలకు హాజరై మిడ్-అట్లాంటిక్ వాలంటీర్ టీంకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆగస్టు 24న జరిగిన చెస్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఈ వనభోజనాల సందర్భంగా బహుమతులు అందజేశారు.

సెప్టెంబరు 15న జరగనున్న లేడీస్ నైట్‌కు మహిళలంతా హాజరవ్వాలని మిడ్-అట్లాంటిక్ వుమెన్ టీం చైర్ సరోజ పావులూరి కోరారు. అక్టోబర్ 19న జరిగే కల్చరల్ ప్రోగ్రామ్స్‌లో పాల్గొనాలని విద్యార్థులు, టీచర్లను మిడ్-అట్లాంటిక్ కల్చరల్ కమిటీ చైర్ సురేష్ యలమంచి ప్రోత్సహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రల్లో వరద బాధితుల సహాయార్థం తానా ఫిల్లీ యూత్ టీం 2500 డాలర్ల విరాళాలు సేకరించింది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన వాలంటీర్ బృందానికి రవి పొట్లూరి, వెంకట్ సింగు ధన్యవాదాలు తెలిపారు. ఈ వనభోజనాలకు ఫని కంథేటి, గోపి వాగ్వల, సురేష్ యలమంచి, కృష్ణ నందమూరి, రంజిత్ మామిడి, నాయుడమ్మ యలవర్తి, కోటి యాగంటి, చలం పావులూరి, ప్రసాద్ క్రొత్తపల్లి, శ్రీ అట్లూరి, విశ్వనాథ్ కోగంటి, మోహన్ మల్ల, సతీష్ చుండ్రు, వెంకట్ ముప్ప, రాజు గుండాల, శ్రీని కోట, శ్రీనివాస్ అబ్బూరి, సరోజ పావులూరి, భవానీ క్రొత్తపల్లి, రాజశ్రీ కొడాలి, రమ్య పావులూరి, మనీషా మేక, అపర్ణ వాగ్వల, పవన్ నడింపల్లి, సంతోష్ రౌతు, శ్రీకాంత్ గూడూరు, వెంకట్ గూడూరు, హేమంత్ యేర్నేని తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారికి, ఫుడ్ డోనర్స్, వెండార్స్‌తోపాటు తానా నాయకత్వానికి కూడా రవి పొట్లూరి ధన్యవాదాలు తెలిపారు.











# వరదబాధితుల కోసం తానా యువ వలంటీర్ల విరాళం




తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన వారిని ఆదుకునేందుకు తానా యువ వలంటీర్లు ముందుకు వచ్చారు. ఫిలడెల్ఫియాలో జరిగిన తానా వనభోజనాల కార్యక్రమంలో యువ వలంటీర్లు ఈ మేరకు విరాళాలను వసూలు చేసారు. అపర్ణ వాగ్వాల సూచనలతో ధీరజ్ యలమంచి, ఇరశ్రీ పొట్లూరి, లౌక్య పావులూరి, కేతన మామిడి, సారసమయి కోగంటి, సుజిత్ వాగ్వాల, కృష్ణ నందమూరి ఈ విరాళాలను వసూలు చేశారు. తానా బోర్డ్ సభ్యుడు రవి పొట్లూరి, తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి, బోర్డ్ డైరెక్టర్ శ్రీని లావు ఇతర తానా నాయకులు వారిని అభినందించారు. ❁

# వరద భాదితుల కోసం న్యూయార్క్‌లో తానా ఆటపాట

ఉభయ తెలుగు రాష్ట్రాలలో వరద సృష్టించిన విలయానికి నష్టపోయిన బాధితులకు తానా అండగా నిలిచింది. వేలాదిగా ప్రాణ నష్టం, ఎన్నో కుటుంబాలు నిరాశ్రయులు కావడం, లక్షలాది ఎకరాలలో పంట నష్టం, వీటన్నిటికీ చలించిన తానా సేన మానవతా దృక్పథంతో బాధిత ప్రాంతాలలో నిత్యావసర రేషన్ కిట్లను అందించింది. అలాగే తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా అమెరికాలో కూడా దాతల నుంచి విరాళాలు సేకరించి బాధితులకు వివిధ రకాలుగా తోడ్పడుతోంది. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో భాగంగా తానా సెప్టెంబర్ 15వ తేదీన న్యూయార్కులో ప్రముఖ యాంకర్ సుమతో 'ఆట-పాట' కార్యక్రమం నిర్వహించింది. నటి, యాంకర్ సుమ కనకాల సమయస్ఫూర్తి, హాస్య సంభాషణలను మేళవించి సభాకార్య క్రమాన్ని అలరించారు, ప్రతి టేబుల్ వద్దకు వెళ్లి ఆహూతులను ఆట పాటల్లో ముంచెత్తుతూ, ఉర్రూతలూగించారు.

200కి పైగా దాతలు హాజరైన ఈ కార్యక్రమం ఉభయ రాష్ట్రాలలోని తెలుగువారికి వరద సహాయాన్ని అందించడానికి తమవంతుగా ఉదారంగా విరాళాలు అందించారు. మానవతా దృక్పథంతో తానా చేస్తున్న కృషిని న్యూయార్క్ ప్రముఖులు ప్రశంసించారు.

జయ్ తాళ్ళూరి, మోహన్ బాధే, కల్పన వనం, రావు వోలెటి, దేవరత్నం, కృష్ణ గుజవర్తి, పూర్ణ అట్లూరి, కృష్ణ మద్దిపట్ల, తిరుమల రావు తిపిర్నేని,కిషోర్ కుంచం, శ్రీదేవి భూమి, జగ్గా అల్లూరి బాధితుల కష్టాల వివరాలు విని స్పందించి విరాళాలు అందిం







చారు. వచ్చిన పదిలక్షల రూపాయలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధికి అందజేశారు.

తానా సంస్థ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సమ్మెట, శిరీష తూనుగుంట్ల, సుమంత్ రామిశెట్టి సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి నగర ప్రముఖులు డా. నోరి దత్తాత్రేయ, నెహ్రూ చెరుకుపల్లి, టి.ఎల్.సి.ఏ,ఎన్.వై.టీ.టి.ఏ, టీ.టీ.ఏ, ఎం.ఏ.టీ.ఏ సంస్థల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

శ్రీలక్ష్మి కులకర్ణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సత్య చల్లపల్లి, జయ ప్రకాష్ ఇంజపూరి, శైలజా చల్లపల్లి, విజయ్ లోతుగడ్డ, సాయి దేవినేని, మురళీ సహకారం అందించారు. తానా కార్యవర్గం రావు వోలెటి, దిలీప్ మునునూరు, శ్రీనివాస్, యమున, శైలజ శంకర్ సహక రించారు.



కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, వరద బాధితులకు ఇతోధికంగా సహాయం చేయడంలో దోహదపడిన న్యూయార్క్ కార్యావర్గానికి తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, పూర్వా ధ్యక్షులు జయ తాళ్ళూరి, వైస్ ప్రెసిడెంట్ నరేన్ కొడాలి, పూర్వాధ్యక్షులు అంజయ్య లావులు అభినందనలు తెలిపారు. ❀

# ఫిలడెల్ఫియాలో తానా లేడీస్ నైట్ విజయవంతం

ఫిలడెల్ఫియాలో తానా మిడ్-అట్లాంటిక్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14, 2024న లేడీస్ నైట్ వేడుకలు ఘనంగా జరిగాయి. 400 మందికి పైగా మహిళలు హాజరైన ఈ వేడుకలకు ప్రముఖ నటి, వ్యాఖ్యాత సుమ ముఖ్య అతిథిగా ఎనర్జిటిక్ టోన్ సెట్ చేయగా, ప్రత్యేక అతిథి మిర్చి భార్గవి తన ఆకర్షణీయమైన హోస్టింగ్‌తో అలరించారు. హాజరైనవారు ఆటలు, రుచికరమైన విందు మరియు అందమైన సంగీతంతో సహా నాలుగు గంటల వినోదాన్ని ఆస్వాదించారు.

తానా మిడ్ అట్లాంటిక్ మహిళల బృందంఈ కార్యక్రమం విజయవంతం కోసం అవిశ్రాంతంగా పనిచేసింది. మిడ్-అట్లాంటిక్ మహిళా కమిటీ చైర్ సరోజా పావులూరి నేతృత్వంలోని బృందం ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించింది.

రాజేశ్వరి కొడాలి, భవాని క్రోతపల్లి, మనీషా మేక, సునీత వాగ్వాల, మైత్రి, నీలిమ వోలేటి, రమ్య మాలెంపాటి, రవీనా తుమ్మల, భవానీ మామిడి, బిందు లంక, సౌజన్య కోగంటి, సలేహా కిల్లేధర్ తదితరుల కృషిని కార్యక్రమానికి హాజరైన వారందరూ అభినందించారు.

తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి మహిళలకు అభినందనలు తెలిపారు. అవిగ్నా జ్యువెల్స్ దీప్తి, బాలాజీ ఫ్లవర్స్ సహా వాలంటీర్లు మరియు దాతలకు













తన అభినందనలు తెలిపారు. 2025 జులై 3 నుంచి 5 వరకు డెట్రాయిట్‌లో 24వ తానా మహాసభలు జరగబోతున్నాయని తెలిపారు.

అందమైన అలంకరణకు ఫణి కంతేటి, సంగీతాన్ని అందించిన డిజె నందా, ఫోటోగ్రఫీ లహరిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి తానా బోర్డు సెక్రటరీ లక్ష్మీ దేవినేని, కళావేదిక అధ్యక్షురాలు స్వాతి అట్లూరి, తానా మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ సమన్వయకర్త వెంకట్ సింగు, సతీష్ తుమ్మల, సునీల్ కోగంటి తదితరులు హాజరయ్యారు.

# TANA Mid-Atlantic Scholarship Program

The TANA Mid-Atlantic team Sponsored the India Mela event on August 25th, 2024, at Ludwig's Firehall playgrounds, in Glenmoore, PA. The event saw an enthusiastic attendance more than 2000 people of Indian diaspora, with many inquiring about the various activities and initiatives planned by the TANA Philly team. Telugu families, in particular, showed keen interest in registering for the TANA Vanabhojanalu, Ladies Night, and the upcoming TANA Cultural Competitions scheduled for October 26th, 2024.






The event organizers expressed their gratitude to TANA Board of Director Ravi Potluri for his sponsorship and honored the TANA team with a plaque in recognition of their contributions.





# TANA Mid-Atlantic Tennis Doubles

TANA Mid Atlantic Tennis Doubles Finals on 4th September 2024 in Hampden Township, Harrisburg, PA a resounding success. Dedication, enthusiasm, and support were instrumental in creating a memorable event.

There are 16 teams participated in this Tournament. Thanks to Venkata Chimmili for conducting tournament. His leadership and meticulous planning ensured everything ran smoothly.

Winners: Ravi Sikhle/Nanda Kishore

Runners: Vamsi Muppala/Bharat Katta

3rd place: Yeshwant/Steve

Thanks to Ravi Potluri (Board of Director), Naga Panchumarthi (Sports Coordinator), Venkat Singu (Mid-Atlantic Regional Representative) for their support.

Thanks for your volunteer and support to Harrisburg TANA core members Raju Gundala, Venkata Subbarao Muppa, Venu Makkena, Naveen Thokala for attending this event.




Thank you all for contributing to a wonderful tournament experience. Looking forward to many more successful events together.







# తానా మిడ్ అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్ విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ ఆధ్వర్యంలో ఫిలడెల్ఫియాలో నిర్వహించిన చెస్ టోర్నమెంట్ విజయవంతమైంది. ఈ పోటీల్లో పాల్గొనేందుకు పలువురు ఉత్సాహం చూపించారు. తల్లితండ్రులు కూడా తమ పిల్లలను ఈ పోటీలకోసం తీసుకువచ్చారు. పిల్లలు చూపించిన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. నిర్వాహకులు కూడా తగిన ఏర్పాట్లు చేయడంతో చదరంగం పోటీలు చక్కగా సాగాయి. వచ్చినవారు ఏర్పాట్లను చూసి నిర్వాహకులను అభినందించారు. ఈ టోర్నమెంట్‌కు డైరెక్టర్‌గా జాషువా మిల్టన్ ఆండర్సన్ వ్యవహరించారు. ఈ టోర్నమెంట్‌ను ఫణి కంతేటి ఆర్గనైజ్ చేశారు. తానా నాయకులు రవి పొట్లూరి (బోర్డ్ డైరెక్టర్), నాగ పంచుమర్తి (స్పోర్ట్స్ కోఆర్డినేటర్), వెంకట్ సింగు (మిడ్-అట్లాంటిక్ రీజినల్ కోఆర్డినేటర్) ఈ పోటీల విజయవంతానికి కృషి చేశారు. ఈ పోటీలకు రంజిత్ మామిడి, నాయుడమ్మ యలవర్తి, వెంకట్ ముప్పా, విశ్వనాథ్ కోగంటి, కృష్ణ నందమూరి, గోపి వాగ్వాలా, ప్రసాద్ క్రోతపల్లి. ప్రసాద్ కస్తూరి, సంతోష్ రౌతు వలంటీర్లుగా వ్యవహరించారు.

**విజేతలు:** ప్రణవ్ కంతేటి, సిద్ధార్థ్ బోస్, లలిత్ కృష్ణ ఉప్పు, అఖిల్ కపలవాయి, అద్వైత్ ఆదవ్ వాసుదేవ్, దేబబ్రత చౌధురి, సజీవ్ సింగారవేలు, సాయిశ్రీసమర్థ్ పెన్నేటి, సహర్ష్ నన్నపనేని, ర్యాన్ బుచా, రేయాన్ష్ రెడ్డి ఎల్ల, జోసెఫ్, ఆద్య తాతి విజేతలుగా నిలిచారు.




Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA
Est. 1977
www.tana.org


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org


EXIT
Telugu Association of North America

# యువ ఆటగాళ్ల ప్రతిభను చాటిన తానా మెగా క్రికెట్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), నార్త్ కరోలినా రాలే తానా టీమ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2వ తేదీన నార్త్ కరోలినాలోని ఫుక్వాయ్ వారినాలో ఉన్న బేకర్ టౌన్ కాంప్లెక్స్ ఎఫ్‌విఎఎ ఫీల్డ్స్‌లో నిర్వహించిన తానా మెగా క్రికెట్ టోర్నమెంట్ విజయవంతమైంది. వాతావరణం అనుకూలంగా లేనప్పటికీ, తమ ప్రతిభను చాటేందుకు పలువురు క్రీడాకారులు ఇందులో పాల్గొని సత్తా చాటారు. ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటలవరకు ఈ టోర్నమెంట్ సాగింది. 8 మందితో కూడిన టీమ్‌లు ఇందులో పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్‌లో విజేతగా కాంకరర్స్ టీమ్ నిలిచింది. రన్నర్స్‌గా ట్రైడెంట్ జట్టును ప్రకటించారు. బెస్ట్ బౌలర్‌గా వంశీ కృష్ణ నార్నె, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా అభివర్ష్ పెద్దిరెడ్డి, ఎంవిపిగా యశ్వంత్ నాగండ్ల, బెస్ట్ అంపైర్ ఉపేంద్ర నిమ్మల ఎంపికయ్యారు.

ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసిన వారికీ, రాలే తానా టీమ్‌కు తానా అప్పలాచియాన్ రీజినల్ రిప్రజెంటేటివ్ రాజేష్ యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి ఈ టోర్నమెంట్‌లో ఆడిన ఆటగాళ్లను అభినందించారు. అలాగే గ్రౌండ్ ఏర్పాట్లు, లాజిస్టిక్స్‌ని నిర్వహించినందుకు వినోద్ కాట్రగుంటకు, వంశీ కట్టా, మిథున్ సుంకర, ప్రకాష్ ప్రణాళికలు, నియమాలను రూపొందించినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ ట్రస్టీ రామకృష్ణ అల్లు, తానా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేని తదితరులు పాల్గొన్నారు.








Cricket


ఉత్తర అమెరికా
తెలుగు సంఘము


ఉత్తర అమెరికా
తెలుగు సంఘము
Association of North America




TANA
SPORTS



# తానా టి7 ఉమెన్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో సత్తా చాటిన మహిళలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మహిళల కోసం నిర్వహించిన టి7 ఉమెన్స్ క్రికెట్ పోటీల్లో మహిళలు తమ ప్రతిభను కనబరిచి అందరి ప్రశంసలను అందుకున్నారు. ఆగస్టు 25వ తేదీన నార్త్ కరోలినాలోని కన్‌కోర్డ్‌లో ఉన్న కెజిఎఫ్ గ్రౌండ్‌లో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజుగా 150 డాలర్లను నిర్ణయించింది. విజేతలకు 275 డాలర్లు, రన్నర్‌కు 150 డాలర్ల క్యాష్ ప్రైజ్ ఇస్తున్నట్లు ప్రకటించింది. తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు.

తానా నిర్వహించి ఈ ఉమెన్స్ క్రికెట్ టోర్న మెంట్‌లో మహిళలు తమ ప్రతిభను చాటారు. ఈ టోర్నమెంట్‌లో 8 టీమ్‌లు పాల్గొన్నాయి. శ్రీనాథ్ దేవర సెట్టి, శరత్ కామెంటరీ అందరినీ ఆకట్టుకుంది. ఈ పోటీల్లో విజేతలుగా స్మైలింగ్ స్రైకర్స్, రన్నర్స్‌గా మాస్టర్ బ్లాస్టర్ నిలిచాయి. ఈ పోటీలకు వలంటీర్లుగా హాసిని నాగుబోయిన, శ్రీజ వంగల, కీర్తన కొత్తపల్లి వ్యవహరించారు. తానా మహిళా నాయకులు మాధురి ఏలూరి, అనూరాధ గుంటుబోయిన, అమూల్య కుడుపూడి, వసంత కావూరి తదితరులు ఈ పోటీల విజయవంతానికి సహకరించారు.

డాక్టర్ సుధ ఈడుపుగంటి (డెంటిస్ట్), పినివిల్లె డెంటల్ స్టూడియో, రియల్టర్ బాలాజీ తాతినేని, రియల్టర్ మోహన్ దగ్గుబాటి ఈ పోటీలకు స్పాన్సర్లుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తానా ఇలాంటి పోటీలను మహిళలకోసం ప్రత్యేకంగా నిర్వ హించాలని కోరారు. బ్యాడ్మింటన్, పికెల్ బాల్, త్రో బాల్ టోర్నమెంట్‌ను మహిళలకోసం కూడా నిర్వ హిస్తున్నట్లు తానా నాయకులు ప్రకటించారు. ❀








SMILING STRIVERS
$ 275.00
two hundred Seventy-five
17 womens






SMILING STRIVERS
two hundred Seventy-five
17 womens



# యువ క్రీడా ప్రతిభను చాటిన తానా టి7 కిడ్స్ క్రికెట్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం క్రికెట్ పోటీల్లో యువ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో తానా టి7 కిడ్స్ టోర్నమెంట్‌ను ఏర్పాటుచేసింది. ఆగస్టు 24వ తేదీన నార్త్ కరోలినాలోని కన్‌కోర్డ్‌లోని కెజిఎఫ్ గ్రౌండ్‌లో రెండు విభాగాల్లో ఈ పోటీలు జరిగాయి. 9,10,11 వయస్సుకల వారికి, 12,13,14 వయస్సు కల పిల్లలకు విడివిడిగా పోటీలను నిర్వహించింది. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజుగా 100 డాలర్లను నిర్ణయించింది. విజేతలకు 200 డాలర్లు, రన్నర్‌కు 150 డాలర్ల క్యాష్ ప్రైజ్ ఇస్తున్నట్లు ప్రకటించింది.

ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఎంతోమంది యువ క్రీడాకారులు ఉత్సాహం చూపించారు. వారి క్రీడా ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. వివిధ చోట్ల ఉన్న యువ క్రికెట్ క్రీడాకారులంతా తానా జెర్సీలతో ఆడుతూ అందరినీ ఆకర్షించారు. తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి ఆధ్వర్యంలో తానా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ టాగూర్ మల్లినేని, తానా టీమ్ స్క్వేర్ చైర్ కిరణ్ కొత్తపల్లి, పట్టాభి కంటమనేని, అన్నె రమణ, వలం టీర్లు వెంకీ అడుసుమిల్లి, చందు బచ్చు, గోపి పాములపాటి, రఘు, వీరమాచనేని, శ్రీధర్ నాగు బోయిన, సతీష్ నాగభైరవ తదితరులు ఈ పోటీల విజయవంతానికి కృషి చేశారు. ❀











Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
NEW INDIANS
TWO HUNDRED


Telugu Association of North America


NEW INDIANS


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
NEW INDIANS
TWO HUNDRED





# తానా కళాశాల పరీక్షలు విజయవంతం

అమెరికా దేశవ్యాప్తంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) వారి కళాశాల పరీక్షలు విజయవంతంగా జరిగాయి. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న తానా వారి ఈ కళాశాల కోర్సుల వార్షిక పరీక్షలకు వందలాదిమంది విద్యార్థులు టెక్సాస్, జార్జియా, నార్త్ కరోలినా, న్యూజెర్సీ, మిచిగాన్, మసాచుసెట్స్, ఒమహా, పెన్సిల్వేనియా తదితర రాష్ట్రాల నుండి హాజరయ్యారు. కూచిపూడి, భరతనాట్యం, కర్ణాటక సంగీతంలలో కళాశాలవారు నిర్వహిస్తున్న ఈ కోర్సులకు అమెరికా వ్యాప్తంగా విశేష ఆదరణ ఉంది. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడటానికి తానావారు చేస్తున్న ఈ కృషికి విద్యార్థినులు వారి తల్లిదండ్రులు మిక్కిలి ఆనందం వెల్లబుచ్చారు.

వివిధ రాష్ట్రాలలో ఈ పరీక్షలు విజయవంతంగా జరగడం పట్ల తానా కళాశాల చైర్ శ్రీమతి మాలతి నాగభైరవ మరియు తానా అధ్యక్షులు శ్రీ నిరంజన్ శృంగవరపు మిక్కిలి సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో విశిష్టత కలిగిన మన సంప్రదాయ కళలను అమెరికాలో నేర్చుకుంటూ మన వారసత్వ సంపదను కాపాడుతున్న విద్యార్థినులని అభినందిస్తూ, అందుకు తోడ్పాటుని అందిస్తున్న వారి తల్లిదండ్రులకు వీరివురు కృతజ్ఞతలు తెలియజేసారు. విద్యార్థినులకు శాస్త్రీయ నృత్యం, కర్ణాటక సంగీతంలో అత్యుత్తమ శిక్షణని అందిస్తూ, ఈ కార్యక్రమం వియవంతమయ్యేలా కృషి చేస్తున్న గురువులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

శ్రీమతి మాలతి మాట్లాడుతూ ఈ సంవత్సరం కొత్తగా పరీక్షా విధానంలో తీసుకువచ్చిన వచ్చిన మార్పులకు విద్యార్థినులు, తల్లిదండ్రులు చాలా ఆనందం వ్యక్తం చేశారని, ఈ మార్పునకు కారణమైన కొత్త కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. వచ్చే వార్షిక సంవత్సరము నుండి వీణ, మృదంగం తదితర కోర్సులను కూడా చేర్చి ఈ కార్యక్రమం








విస్తృతిని పెంచుతూ మరింతమంది గురువులను తానా కళాశాలకు సంఘటితం చేస్తూ మరెందరో విద్యార్థినులకు చేరువ చేయాలని సంకల్పిస్తున్నామని తెలియజేశారు.

తానా కళాశాల ముఖ్య సలహాదారులైన రాజేష్ అడుసుమిల్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న కళాశాల కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

కళాశాల కోఆర్డినేటర్స్ వెంకట్ ఆవిర్నేని, రవీంద్ర చిట్టూరి, రమా ప్రత్తిపాటి మరియు తానా ప్రతినిధులు కృష్ణప్రసాద్ సోంపల్లి, వెంకీ అడబాల, రామకృష్ణ వాసిరెడ్డి, నాగ పంచుమర్తి, పరమేష్ దేవినేని, శ్రావణి సుధీర్ తదితరులు ఆయా నగరాల నుండి ఎంతో సహకారం అందించారు. విద్యార్థినులు, వారి తల్లి దండ్రులు ఈ కళాశాల ప్రోగ్రాంకి చూపిస్తున్న ఆదరణకు ముగ్దులైన తానా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి మరింత ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు.







# వెన్నెల్లో ఆడపిల్ల

## యండమూరి వీరేంద్రనాథ్



**జరిగిన కథ**

చదరంగం పోటీలో పాల్గొనడానికి వచ్చిన రేవంత్‌కి ప్రభాకర్ నిమ్మకాయ ఇస్తాడు. ప్రభాకర్‌తో తలపడిన రేవంత్ గెలుపుకు అడుగు దూరంలో ఉండగా అతను హిప్నటైజ్ చేస్తున్నాడని ఆరోపిస్తాడు ప్రభాకర్. రేవంత్ జేబులో సీతారాం ఇచ్చిన నిమ్మకాయ దొరుకుతుంది. వార్తాపత్రికల్లో పతాకశీర్షికలతో రేవంత్ హిప్నాటిజమ్ గురించిన వార్తలు వస్తాయి. రేవంత్ తన ఉద్యోగానికి రాజీనామా చేయాలనుకుంటాడు. రేవంత్‌ని బ్లయిండ్ ఫోల్డ్ ఆడమని సలహా ఇస్తుంది వెన్నెల్లో ఆడపిల్ల. బ్లయిండ్ ఫోల్డులో రేవంత్ నెగ్గుతాడు. జేమ్స్ పెళ్లి చేసుకుంటానని చెప్తాడు రేవంత్‌తో. వెన్నెల్లో ఆడపిల్ల ఎవరో తెలుసుకోవడానికి కంప్యూటర్ టెక్నాలజిస్ట్ పండిత పిచ్చయ్యశాస్త్రిని కలుస్తారు రేవంత్, జేమ్స్

అక్కడ జనం ఎక్కువగా లేరు. ఉన్న వాళ్లందరూ హడావుడిగా ఉన్నారు. జేమ్స్ సూట్‌లో సులోచన పట్టుచీరలో ఉన్నారు. వేలికి జేమ్స్ బహుమతిచ్చిన ఉంగరం ఉంది. పెళ్లికళ వచ్చేసింది.

పెమన్సులా ప్రాడక్ట్స్ ఉద్యోగులు ఒకవైపు, టెలిఫోన్ ఎక్ఛేంజిలో పనిచేసే అమ్మాయిలు మరోవైపు ఉన్నారు. పెళ్లి జరిగి గంట కావస్తోంది. బఫే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

జేమ్స్ స్నేహితులకి అంతమంది ఎక్ఛేంజ్ అమ్మాయిల్ని ఒకేచోట చూడటం థ్రిల్లింగ్‌గా ఉంది. సంభాషణ టెలిఫోన్స్ మీదకు మళ్లింది. ఒక కుర్రవాడు ఎవరో నోరు జారి, “ఇంత బేవార్సు డిపార్టుమెంటు ఇంకొకటి లేదు,” అన్నాడు. అంతే అమ్మాయిలందరూ సివంగుల్లా అతడి మీద విరుచుకు పడి తిట్టీ, కన్విన్స్ చేసి చివరకు అతడిని తప్పు ఒప్పుకునేలా చేశారు.

“ముఖాముఖి మాట్లాడేటప్పుడు ఎదుటి వాళ్లని చిరునవ్వుతో ఎంత ఆహ్లాదపరచవచ్చో, ఫోన్‌లో కూడా తియ్యటి కంఠంతో కస్టమర్ని అంతే ఆకట్టుకోవచ్చు,” అన్నాడు పెమన్సులా జి.యమ్.

“ఎప్పుడూ ఒకే స్టాండర్డ్ మాటలు, థాంక్స్... థాంక్యూ సర్... యూ ఆర్ వెల్కమ్ సర్... వాటిని వాడీ వాడీ బోర్ కొడుతుంది,” అంది ఒక ఎక్ఛేంజ్ అమ్మాయి.

ఒక కుర్రవాడు ఓరగా చూస్తూ, “మొదటి రెండు మాటలు ఉపయోగిస్తే పర్లేదేమో కానీ, చివరి మాటకి వేరే అర్థం వస్తుందేమో,” అన్నాడు. గొల్లున నవ్వులు. అమ్మాయిల మొహం మొదట ఎర్రబారినా వాళ్లూ నవ్వేసేరు.

‘ఫోన్ల గురించి నాకు కాస్త తెలుసు,” అన్నాడు జి.యమ్. “ఆల్ రైట్, వెరీ వెల్... లాంటి పదాలు ఫోన్‌లో ఉపయోగించకూడదని చాలామంది ఆపరేటర్స్‌కి తెలీదు. మోనోటోన్, కలలో తేలిపోయే కంఠం, ష్రిల్ వాయిస్, మంద్రస్వరం - ఇవన్నీ ప్రాక్టీసు ద్వారా వదిలి పెట్టాలి. అంతవరకూ ఎందుకు? మీకు 1000 నెంబరు కావాలంటే ఎలా పిలుస్తారో చెప్పండి చూద్దాం,” అని ప్రశ్నించాడు. అంతమంది అమ్మాయిల్ని చూసేసరికి ఆయనకి కూడా పాత రోజుల హుషారు వచ్చినట్టుంది.

“వన్ ట్రిబుల్ జీరో,” అన్నదో అమ్మాయి.

“తప్పు,” అన్నాడు.

“వన్ డబుల్ జీరో, జీరో.”

“కాదు వన్ జీరో. డబుల్ జీరో అనాలి. 1114ని ఏమంటారు?”

ఆయన ముందు చెప్పింది గుర్తు పెట్టుకొని ఓ అమ్మాయి, “వన్. డబుల్ వన్. ఫోర్,” అనేసింది.

“తప్పు,” అన్నాడు.

అమ్మాయిల ఓటమిని అబ్బాయిలు చిరునవ్వుతో గమనిస్తున్నారు.

“...డబుల్ అనేది మొదటగానీ చివరగానీ రావాలి. 1114ని డబుల్ వన్, వన్, ఫోర్ అనాలి.”

వీళ్లిలా మాట్లాడుకుంటున్న సమయానికి వీళ్లకి దూరంగా బాల్కనీ రెయిలింగ్‌కి ఆనుకుని ప్లేటు చేతిలో పట్టుకుని స్పూన్‌తో మౌనంగా తింటున్నాడు రేవంత్.

“ఏమిటిక్కడ ఉన్నారు,” అంటూ వచ్చింది సులోచన.

రేవంత్ నవ్వి ఊరుకున్నాడు. ఇద్దరి మధ్యా కొంతసేపు నిశ్శబ్దం రాజ్యమేలింది.

“జేమ్స్ మీకు ఎంతకాలం నుంచీ తెలుసు?”

“దాదాపు పది సంవత్సరాల్నుంచీ.”

మళ్లీ నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దంలో తటపటాయింపు. సందిగ్ధ అసందిగ్ధాల మేళవింపు. దూరంగా ఉన్న జనాన్ని చూస్తూ ఆమె అంది, "మా జీవితం ఎలా సాగబోతోంది?"

ఆమె నుంచి వచ్చిన ఆ ఘాటు ప్రశ్న అతడిని ఓ క్షణం తికమక పెట్టింది. తలెత్తి ఆమెవైపు చూశాడు. ముఖంలో కొత్తగా వచ్చిన పెళ్లికళతో పాటూ భవిష్యత్తు పట్ల ఆందోళన మిళితమై ఉంది.

"ఉన్నట్టుండి హఠాత్తుగా అయిపోయింది. ఇదంతా తల్చుకుంటూంటే కలో నిజమో అర్థం కావటం లేదు." దిగులుగా నవ్వింది.

ఆమె ఏమి అడుగుతోందో అతడికి అర్థమయింది. చెప్పటం మొదలుపెట్టేడు.

"ప్రవర్తనకీ, మాటకీ నిజాయితీ లంకె వెయ్యగల మనుషులు ఈ కాలంలో అరుదు. మనసులో ఒకటి పెట్టుకుని పైకి మరొకటి మాట్లాడే ఎంతోమంది కన్నా ఏ భేషజాలూ, హిపోక్రసీ లేని జేమ్స్ ఎన్నో రెట్లు మంచివాడు. ఏమి నమ్ముతాడో అదే చేస్తాడు. మనసుకి మంచితనం ముసుగు వెయ్యడు కాబట్టి మాటలు కరుగ్గా, భావాలు అపాయకరంగా కనబడతాయి."

"కానీ అతడు సెక్సు గురించి, స్త్రీ పురుష సంబంధాల గురించీ చాలా ఫ్రీగా మాట్లాడటం... మా వైవాహిక జీవితంలో దీని ప్రభావం ఎలా ఉంటుందో అని నాకు భయంగా ఉంది."

"అతడు పెరిగిన పరిస్థితులు అలాంటివి," అన్నాడు రేవంత్.

"మనిషి మీద అతడి చుట్టూ ఉన్న పరిస్థితుల ప్రభావం చాలా పడుతుంది. వాటి నుంచి బైటపడి తనకిష్టమైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవటానికి అతడికి కొంచెం టైం పడుతుంది. ఈ మార్పు కొంతమంది చాలా తొందరగా సాధించగలిగితే, కొంతమంది జీవిత కాలం మొత్తంలో సాధించలేరు. మనిషిలో ఈ ఎవల్యూషన్ గురించి అర్థమవ్వాలంటే 'బార్న్ టు విన్' పుస్తకం చదవండి. గొప్ప ట్రాన్సాక్షనల్ అనాలిసిస్. 'నేను బాగాలేను. ప్రపంచం బాగాలేదు,' అనేది మనిషి జీవితపు మొదటి స్థితి. 'I am not ok - you are not ok.' పసిపిల్లలు ప్రతి దానికీ ఏడవటం ఉదాహరణ! దీని తరువాత స్టేజి, 'నే బాలేను. నేను తప్ప ప్రపంచం అంతా బావుంది.' 'I am not ok - you are ok.' తల్లిదండ్రులు సినిమాకి వెళ్తూంటే ఏడేళ్ల కుర్రవాడి ఏడుపు లాంటిది. ఆ పై వచ్చేది మూడో స్టేజి. 'నేను బావున్నాను ప్రపంచమే బావోలేదు.' 'I am ok - you are not ok' అనేది. పదిహేనూ-ఇరవై సంవత్సరాల మధ్య పిల్లలకి తమమీద తమకి విపరీతమైన నమ్మకమూ, తల్లిదండ్రులతో మాట్లాడాలంటే నిరాసక్తత, అకారణమైన కోపమూ, తన సిద్ధాంతాలు ఎవరూ గుర్తించటం లేదన్న తపన, వాదనలూ, తిట్లూ, కొట్టుకోవటం ఈ స్టేజి లక్షణాలు. ఇది కూడా దాటితే ఆఖరిది అత్యుత్తమమైన వినయం, ఒద్దిక, అవతలి వారిని వారి కళ్లజోడుతో చూసి క్షమించటం, జ్ఞాన స్వోత్కర్ష తగ్గటం, కేవలం సద్విమర్శ, సదా మంద హాసం- 'I am ok - you are ok,' అనే నాలుగో స్టేజి లక్షణాలు. ప్రతి మనిషీ ఈ నాలుగు స్థితుల్లోనూ ఏదో ఒక స్టేజిలో ఉంటాడు. ఆ స్థితిలోంచి ఎంత తొందరగా నాలుగవ స్టేజికి వెళ్లిపోతే అంత మంచిది. అయితే నూటికి తొంభైమంది ఆ చివరి స్థితి చేరుకోలేరు. దురదృష్టవశాత్తూ జేమ్స్ ఇంకా మొదటి స్టేజీలోనే ఉన్నాడు. ఈ చైల్డ్ స్థితి నుంచి అతడిని అడల్ట్ స్టేజికి తీసుకురావాలంటే మీరు పేరెంట్‌గా మారాలి. మొగవాడి జీవితానికి ఈ ఆలంబనని ఇవ్వటానికే బహుశా దేవుడు స్త్రీని సృష్టించాడనుకుంటా. తనెవరో చెప్పకుండానే నా మీద అంత ప్రభావం చూపించిన వెన్నెల్లో ఆడపిల్లే దీనికి ఉదాహరణ."

ఎందుకో తెలీదుకాని వెన్నెల్లో ఆడపిల్ల ప్రసక్తి రాగానే సులోచన పెదాలమీద నవ్వు వెలిసింది.

## 14

రాత్రి పదయింది. ఆహ్వానిస్తున్నట్టు తెల్లటి పక్క. గదంతా మల్లెపూల పరిమళం. కొత్త అందం వచ్చినట్టు గది నీట్‌గా ఉంది. గిటారు అటకెక్కింది. డ్రాయింగ్ స్టాండ్ మంచం క్రిందకు దూరింది.

సులోచన, జేమ్స్ మంచంమీద కూర్చొని ఉన్నారు. దాదాపు అరగంట నుంచీ అతడు జీతం గురించీ, పిల్లలు ఎప్పుడు కావాలీ అనుకొన్నదీ, స్మోకింగ్ పట్ల ఆమె అభిప్రాయం అన్నీ అడుగుతూంటే ఆమెకి కొద్దిగా నిరుత్సాహంగా ఉంది. 'మొదటి రాత్రి మాట్లాడుకోవాల్సిన మాటలేనా యివి?' అనుకొంది. గడియారం పదకొండు కొట్టింది. అతడు ఆమెను దగ్గిరకు తీసుకున్నాడు.

అతడి మెడ వంపులో ఆమె తాదాత్మ్యతతో కళ్లు మూసుకుని ఉండగా, ఆమె నిశ్చింతని భంగపరుస్తూ అతడామెని, "... ఆర్యూ గుడ్ ఇన్ బెడ్!" అని అడిగాడు

ప్రశ్న అర్థమవగానే ఆమె చిగురుటాకులా వణికి వెంటనే సర్దుకుంది. ఐ యామ్ నాట్ ఓ.కే - యు ఆర్ నాట్ ఓ.కే. నే బాలేను - నువ్వు బాలేవు.

"ఏ అమ్మాయి అయినా ముందు ప్రేమ పంచుకోవాలనుకుంటుంది. ఆపై, ఆ ప్రేమని ప్రదర్శించటం కోసం పక్క పంచుకోవాలనుకుంటుంది. ప్రేమంటేనే తెలియని అమ్మాయికి బెడ్ సంగతి ఎలా తెలుస్తుంది?"

అతడు అప్రతిభుడై, "అయితే నీ గురించి నేను అనుకున్నది తప్పన్నమాట," అన్నాడు.

"ఏమనుకున్నారు నా గురించి? చాలామందితో పరిచయం ఉందనుకున్నారా? అలా అనుకుని కూడా నన్ను చేసుకున్నారా?"

ఆ నిష్ఠూరానికి అతనేమీ ఫీల్ అవ్వలేదు. చాలా మామూలుగా, "స్త్రీ నాకు కొత్తకాదు. అటువంటప్పుడు నా భార్యకి పురుషుడు కొత్త అవ్వాలని కోరుకునే హక్కు నాకు లేదు. ఒకరికొకరు తోడు ఉండటం కోసం, ఒకరి అవసరాలు వేరొకరు తీర్చటం కోసం వివాహం అనేది జరుగుతుంది. ఈ ప్రేమా, ఆప్యాయతా ఇదంతా ట్రాష్ అని నా ఉద్దేశ్యం. ఒకర్నొకరు చూసుకోకుండా మా రేవంత్, ఆ వెన్నెల్లో ఆడపిల్ల గంటలు తరబడి ఫోన్‌లో మాట్లాడుకుంటూ ఉంటారు. పర్వాలేదు. గొప్ప అనుభవం. కానీ దానికి ప్రేమ అని పేరు పెడితేనే నాకు నవ్వొస్తుంది," అన్నాడు.

"అలా మాట్లాడుకోవటంలో ప్రేమ ఏమీ లేదంటారు."

"ఏమీ లేదు!"

ఆమె తేలిగ్గా ఊపిరిపీల్చి, "బ్రతికించారు," అంది.

"ఎందుకు?"

"వెన్నెల్లో ఆడపిల్లని నేనే కాబట్టి," అంది రాజ సులోచన.

జేమ్స్‌కి ఒక క్షణంపాటు ఆమె చెబుతున్నది అర్థంకాలేదు. అయిన తరువాత కూడా అయోమయంలోనే ఉండిపోయాడు. ఆ నిజాన్ని వెంటనే అన్వయించుకోలేక సతమతమై చాలాసేపటికి తేరుకుని, "ఏమిటీ...?" అన్నాడు. మెదడంతా ఎవరో నొక్కి పట్టినట్టయి స్తబ్దమైంది. గొంతు బొంగురైంది.

సులోచన మామూలుగానే, "మీ స్నేహితుడు రేవంత్‌కి ప్రతిరోజూ ఫోన్ చేసేది నేనే. మొదట్లో ఏదో సరదాగా చేసేను. మనం ఇలా పెళ్లి చేసుకుంటామని అనుకోలేదు," అంది.



అప్పటికే అతడు పక్కమీద నిటారుగా కూర్చున్నాడు. ఎప్పుడూ లేనిది అతని మొహంలో ఉద్వేగం కొట్టొచ్చినట్టు కనబడుతోంది.

"మైగాడ్!" అన్నాడు.

"రేవంత్ నిన్ను ప్రాణంకన్నా ఎక్కువగా ప్రేమిస్తున్నాడు."

"ఒకసారి కూడా చూడని అమ్మాయిని ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమించటం అసాధ్యమని మీరు ఇప్పుడే అన్నారు."

"నీకతని సంగతి తెలీదు. నువ్వెంత తప్పు చేసేవో కూడా నీకు తెలియటం లేదు," అని, కొంచెంసేపు నిశ్శబ్దంగా ఉండి, "ఐతే ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీలో చదవడం?" అని అడిగాడు.

"అంతా బోగస్," నవ్వింది.

అతడు నవ్వలేదు. ఆమె మొహం కేసే చూస్తూ ఉండిపోయాడు. ఎన్నో చెప్పాలనుకుంటున్నాడు. కానీ మాట రావటం లేదు.

ఆమెకి మాత్రం అతడి రియాక్షన్ ఆశ్చర్యంగా ఉండి, "ఏమిటలా ఉన్నారు?" అని అడిగింది.

అతడు తెప్పరిల్లి, "ఏం లేదు," అని తరువాత మళ్లీ ఏదో అందామనుకొని మానేసేడు. సిగరెట్ వెలిగించి, తనలో తనే అనుకొంటున్నట్టు, "ఈ దెబ్బకి అతడు కోలుకోలేడు," అన్నాడు.

"మీరింత చిన్న విషయానికి ఎందుకు ఇంత ప్రాముఖ్యత ఇస్తున్నారో అర్థం కావటంలేదు. స్నేహితుడి భార్యనని తెలిశాక కూడా అతడు తన ఇష్టాన్ని ఇలాగే కొనసాగిస్తాడని నేననుకోను," అంది.

"కొనసాగించటమా? నాన్సెన్స్. నా భార్యవని తెలిశాక ఇక ఇటువైపు కన్నెత్తి కూడా చూడడు."

"మరింకేం? అయినా నేనే వెన్నెల్లో ఆడపిల్లనని అతడికి చెప్పే అవసరం ఏముంది? కొంతకాలం ఫోన్ రాకపోయేసరికి అతడే నెమ్మదిగా ఆ విషయం మర్చిపోతాడు. మీరన్నట్టు ఈ ప్రేమా, అభిమానం అంతా ట్రాషేగా? అతని సంగతి వదిలెయ్యండి. మీ సంగతి చెప్పండి."

జేమ్స్ భార్యవైపు విసుగ్గా చూసి లేచి కిటికీ దగ్గరకు వెళ్లి కిటికీలోంచి బైటకి చూస్తూ కొంచెంసేపు నిల్చున్నాడు.

"ఎలా? ఇప్పుడెలా?" అని అతడు అనటం వినిపించింది.

ఆమె లేచి అతడి దగ్గరకు వెళ్లింది. కొంచెం తటపటాయించి నెమ్మదిగా అంది, "పోనీ నేనది కొనసాగిస్తాను."

బులెట్ తగిలినవాడిలా అతడు చప్పున వెను దిరిగి, అర్థంకాక, "ఏమిటీ?" అని అరిచాడు.

"మీ బాధ మీ స్నేహితుడి గురించే కదా. వెన్నెల్లో ఆడపిల్లలాగే అతడిని ఫోన్‌లో పలకరిస్తూ ఉంటాను. చూస్తే గుర్తుపడతాడు కనక కలుసుకోవటాన్ని ఎలాగో వాయిదా వేస్తూ పోతాను. తరువాత నెమ్మదిగా పరిచయాన్ని తగ్గిస్తూ వచ్చేస్తాను. ఈ లోపులో అతడు మర్చిపోతాడు."

అతడు చేతిలో సిగరెట్ ఆఖరి పఫ్ పీల్చి విసిరేసేడు. సాలోచనగా గెడ్డం గోక్కుంటూ, "అన్నిటికన్నా ఈ ఆలోచనే కొద్దిగా బావున్నట్టుంది," అంటూ వచ్చి పక్కమీద కూర్చొన్నాడు.

ఆమె కూడా వచ్చి అతని పక్కన కూర్చొంటూ, "నన్ను క్షమించండి. అసలు ఇది మీకు కూడా చెప్ప కూడదనే అనుకున్నాను. కానీ మీకు నిజాయితీ, ఫ్రాంక్‌నెస్ ఇష్టమని అనటంతో చెప్పాను," అంది.

"లేదు. లేదు చెప్పటమే మంచిదయింది," ఆమె చేతి మీద చెయ్యివేస్తూ అన్నాడు.

అతడి భుజం మీద తల ఆన్చి నెమ్మదిగా నిద్ర లోకి జారుకుంది. అతడు చెయ్యి సాచి లైట్ ఆర్పేశాడు. గదిలో చీకటి పరుచుకుంది. బెడ్ లైట్ చీకటిని పారద్రోలలేకపోతోంది.

రాత్రి పదకొండు దాటటంతో ఊరంతా నిశ్శబ్దం లోకి జారుకుంది. ఎక్కడో ఓ కుక్క మాత్రం ఉన్న ట్టుండి ఒక్కోసారి ఏడుస్తోంది. ఒక బిచ్చగాడు రామ దాసు కీర్తన పాడుకుంటూ వెళుతున్నాడు.

జేమ్స్ తలెత్తి పక్కకి చూశాడు. గిటారు కన బడింది. డ్రాయింగ్ రూమ్ వెనకాల గూట్లో ఇండియన్

ఇంక్ కనబడింది. ఆ రెండే ఇప్పటివరకూ తన సహచరులు. తన బాధనీ, ఆనందాన్ని పంచుకున్న మిత్రులు. తలతిప్పి భార్య వంక చూశాడు. నిద్ర పోతోంది. మళ్లీ పై కప్పుకేసి చూశాడు. బెడ్ లైట్ చుట్టూ ఒక పురుగు తిరుగుతోంది. అతడికెందుకో ప్రపంచం అంతా ఆనందంగా ఉన్నట్టు, తనొక్కడే విషాదంగా ఉన్నట్టు అనిపించింది. అంతా కలిసి తనని మోసం చేస్తున్న ఫీలింగ్. ఫోన్ రాగానే రేవంత్ మొహంలో తొణికిసలాడే ఆనందం, గంటల తరబడి మాట్లాడు కోవటం, తనూ మాట్లాడి సిస్టర్ అనటం...

అప్పుడు కలిగింది అతడికి అనుమానం...

ఆరోజు తనతో మాట్లాడిన అమ్మాయికీ, సులోచన కంఠానికి తేడా ఉన్నట్టు.

ఆ అనుమానం రాగానే సంతోషం వేసింది.

కానీ మళ్లీ అంతలోనే మరో ఆలోచన. ఒకవేళ రెండు కంఠాలూ ఒకటే అయితే మాత్రం నష్టం ఏమిటి? తను ఇటువంటి వాటికి ప్రాముఖ్యం ఇవ్వడుగా. తన థియరీ ప్రకారం ప్రేమ ఓ ట్రాష్. స్త్రీ పురుషులు కేవలం శారీరకావసరాలు తీర్చుకోవటానికే అది. ఆ లెక్కన ఈ తన భార్య గతం, వర్తమానం, భవిష్యత్ ప్రవర్తన ఎందుకు? సులోచన తనకెంత సంతోషాన్ని ఇవ్వగలదన్నదే కావల్సింది.

అతడు తలతిప్పి చూశాడు. పక్కకి తిరిగి పడుకున్న సులోచన నడుము వంపు మీద లైటు వెలుతురు పడి మెలికలో అదృశ్యమవుతోంది.

ఈ నడుము మీద ఏ పర పురుషుడి చేతులు మొదటిసారి పడి ఆ లేతదనాన్ని ఆస్వాదించాయో, ఈమె ఈ లేత చేతివేళ్లు తొలిసారి భయం భయంగా కంపిస్తూ ఏ పురుషుడి మెడ చుట్టూ పెనవేసు కున్నాయో.

అతడు ఇబ్బందిగా కదిలాడు. తన వస్తువుని ఎవరో తీసుకుపోతున్న ఫీలింగ్, స్వచ్ఛమైన చిత్రాన్ని ఎవరో కల్తీ చేసిన భావన.

అతడు పక్కమీద ఇంకోసారి ఇబ్బందిగా కదిలి లేచి కిటికీ దగ్గరకొచ్చి మరో సిగరెట్ వెలిగించాడు.

ఆ అలికిడికి ఆమె కళ్లు విప్పి, అంత రాత్రి వరకూ అతడు మెలకువగా ఉండటం గమనించి లేచి కూర్చొని, "మీరు నిద్రపోలేదా!" అంది ఆశ్చర్యంగా.



అతడు నెమ్మదిగా వెనుదిరిగి భార్య వైపు కన్నార్పకుండా చూసి పక్క దగ్గరగా వచ్చి కూర్చుని, "నేను ఈ నిజాన్ని అన్వయించుకోలేకపోతున్నాను," అన్నాడు.

"ఏ నిజాన్ని?"

"నువ్వు రేవంత్‌కి ఫోన్ చేయటాన్ని."

ఆమె వెంటనే జవాబు చెప్పలేదు. గదిలో నిశ్శబ్దం కూడా వారిద్దరినీ ఉత్సుకతతో గమనించ సాగింది. ఆమె గొంతు సవరించుకుంది. ఏ అహమూ, స్వాభిమానమూ లేకుండా అతడు అలా చెప్పటం ఆమెకి ముచ్చటేసింది. చేతివేళ్ల వైపు చూసుకుంటూ చిన్న స్వరంతో అన్నది.

"నాకు మనస్తత్వ శాస్త్రమూ, పెద్ద పెద్ద ఇంగ్లీషు పదాలు తెలియవు. మీరు నన్ను అడిగారు, 'ఆర్యూ గుడ్ ఇన్ బెడ్' అని, వేరే సంబంధాలు ఉన్నా పర్లేదని తేలిగ్గా తీసిపడేశారు. కానీ అది అనుకున్నంత తేలిక విషయం కాదని నేను అనుకుంటున్నాను. పైకి అలా అన్నా మనసులో ఏమూలో ఉంటుంది. మీ చిన్నప్పటి పరిస్థితులూ, మీ జీవితం మీకీ ప్రపంచం మీద కసినీ, ద్వేషాన్నీ పుట్టించి ఉండవచ్చు. అందుకే మీరు మీ ఇష్టాల్ని మనసులో దాచుకొని పైకి మాత్రం అయిష్టాన్ని ప్రదర్శిస్తున్నారు. నేను మీకు చెప్పేటంత పెద్దదాన్ని కాదు. పెద్దగా చదువుకున్న దాన్ని కూడా కాదు. ఎలా చెప్పాలో కూడా తెలియటంలేదు. పరాయి సంబంధాల వరకూ ఎందుకు? తను దగ్గర లేనప్పుడు ప్రియురాలు తన స్నేహితురాళ్లతో సరదాగా నవ్వుతూ మాట్లాడినా భర్తకి బాధగానే ఉంటుంది. 'నేను లేనప్పుడు కూడా నువ్వు అలా ఆనందంగా ఎలా ఉండగలవు?' అని బాధ పడతాడు. కనీసం తొలి రోజుల్లో అయినా అలా బాధా, అసూయా ఉండటమే ఆకర్షణ. అదే ప్రేమకి తొలిమెట్టు. నేనెవరితోనో ఫోన్‌లో మాట్లాడానని తెలిసి మీకీ రాత్రంతా నిద్రపట్టటం లేదంటే... నాకు అంతకన్నా కావల్సిందేముంది. మీ మనసు అట్టడుగు పొరల్లో ఎక్కడో నామీద ప్రేమ ఉందన్నమాట. కాదని క్యాజువల్‌గా నిర్లక్ష్యంగా అనెయ్యటానికి ప్రయత్నించకండి. నా భర్త బాధ పడ్డాడని తెలిస్తేనే నాకు గర్వంగా ఉంటుంది. ఎందుకంటే అలాటి పరిచయాలు నాకేమీ లేవు, కాబట్టి..."

ఆమె ఆఖరి వాక్యం అతనికి వెంటనే అర్థం కాలేదు. అర్థం కాగానే, "అయితే నువ్వు... నువ్వు..." అంటూ అర్థోక్తిలో ఆపు చేసేడు.

ఆమె నవ్వి, "నేను వెన్నెల్లో ఆడపిల్లని కాను," అంది.

మరుక్షణం ఆమెకి ఊపిరి సలపలేదు. అతడామెను గాలిలా చుట్టుముట్టాడు. పర్లేదు. ప్రపంచంలో గొప్ప గొప్ప ఆనందాలన్నీ మొదట్లో బాధ పెట్టేవే. గంట గడిచేక, అలసి సొలసి అతడి కౌగిలిలో నిశ్చింతగా నిద్రపోవటానికి ఉపక్రమిస్తూ అనుకొంది- 'మనసు చుట్టూ పేరుకొన్న పొర కరగటం ప్రారంభం అయింది. తొందర్లోనే అది మామూలు ఆనందాలకీ, బాధలకీ స్పందించడం మొదలు పెడుతుంది. ప్రపంచం మీద నమ్మకం కుదరటానికి ఇది తొలి మెట్టు. ఇక ఐ యామ్ ఓకే - హి విల్ బి ఓకే. థ్యాంక్యూ రేవంత్.'

ఇక వారి గురించి చెప్పటానికి కథేమీ లేదు.

*(ఇంకా ఉంది)*



కవిత

# వాన రాదారుల్లో...

బండ్ల మాధవరావు

చూరునుంచి కారుతున్న వాన నీళ్లు
సరాసరి అన్నం కంచంలోనే పడుతున్నాయి
తడిసిన పుల్లలు
పొయ్యిలో రేపుతున్న పొగ
ఇంటిని కంటిని చుట్టుముట్టి
కన్నీటి తుపాన్లు రేపుతోంది

వానంటే గ్రీష్మానికి ఎండిన
మట్టి గర్భాన్ని తడిపే చినుకు మాత్రమే కాదు
సుడులు తిప్పే నీళ్లల్లో
బతుకుల్ని తిప్పేసే
చినుకుల సమూహం కూడా

వానంటే మొలలోతు నీళ్లల్లో మునిగిన
ఆరుగాలపు కష్టం కూడా

రేకుల్లోంచో మైనపు కాగితాల మధ్య నుంచో
కారుతున్న దుఃఖపు బొట్లు కూడా

కట్టుకున్న బట్టలు మాత్రమే మిగిలి ఉన్న వేళ
గుప్పెడు మెతుకుల కోసం ఆహార పొట్లమై
వర్షం కళ్లతో దిక్కులు చూడటం కూడా

టీవీల ముందు పోసిన
వేడి వేడి పకోడీలు నంజుకొంటూ
పొంగిపొర్లుతున్న కాలువల
దృశ్యాల ముక్కలు తింటున్న ఎవరికైనా
అది ఒకానొక దృశ్యం మాత్రమే

కొండలే ప్రవహించాయో
అడవులే కొట్టుకొచ్చాయో
ఆక్రమణలై మూసుకుపోయిన
దారుల్ని ఒరుసుకుంటూ
నిన్ను నిండా ముంచేసిన నీటినే అడగాలి

చెరువు కాళ్లల్లో
ఆకాశహర్మ్యాలై దిగబడ్డ
ముళ్లకంపల్ని తొలగించేదెవరు

కాగితప్పడవల పిల్లకాలువలు మహోధృతాలై
నగరాల నడిరోడ్లపై పారుతున్నప్పుడు
నదిని తినేసిన చెదపురుగుల్నే
ప్రశ్నించాలిప్పుడు
నీరింకి పోవాల్సిన చోట
మనిషింకి పోవడమే విషాదం



*బండ్ల మాధవరావు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. నాలుగు కవితాసంపుటాలు, ఒక దీర్ఘకవిత ప్రచురించారు. పిల్లలకి రచనలో శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. పాపినేని శివశంకర్‌తో కలిసి కథ-కవిత సంకలనం ప్రచురించారు. విజయవాడలో శిఖర స్కూలు నిర్వాహకులు. వివిధ సాహిత్య కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. పుట్టి పెరిగింది ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి. ప్రస్తుత నివాసం విజయవాడ.*




అసలు నిన్న రాత్రేం జరగనట్టు తెల్లారేకా తయారైన నేను, తణుక్కి పన్నెండు కిలోమీటర్ల అవతలున్న అలంపురం దాటేను. దారి పక్కన ఆ మాసిన నిక్కరేసుకున్న ముసిలోడొకడు మైలురాయి మీద కూర్చొని మా కారునే చూస్తున్నాడు. మేక నోటికి ఆ గట్టు మీదున్న చెట్టు కొమ్మ అందకపోతే పైకెక్కింది రెండో మేక. దాని బరువుకి కిందకి దిగినా కొమ్మని హాయిగా అందుకుని మేస్తుంది మొదటి మేక. పురుగుల మందు కొట్టే ఇత్తడి స్ప్రేయర్‌ని భుజానికి తగిలించుకున్న ఆ మనిషి కాలవకి అడ్డంగా వేసిన ఆ తాటిపట్టి దాటుతున్నాడు.

మేం షూటింగ్ చెయ్యబోయే ఆ కోనాల ఊళ్లోకి ఎంటరవుతున్నాం. ఆ చిన్ని పల్లెటూరి వీధుల మలుపులు తిరుగుతున్న మా కారుని పొద్దున్నే చేసుకుంటున్న పనులు మానేసి చూస్తున్నారు జనాలు. ఆ చివర్లో వున్న మున్సబు సూర్రావుగారి మేడ దగ్గరాగింది కారు. అది రచయిత్రి కోడూరి (ఆరికపూడి) కౌసల్యాదేవిగారి అక్కయ్య జగన్మోహినిగారి మేడంట. మొత్తం సినిమా షూటింగు జరిగేది అందులోనే. మా కారాం గిందో లేదో సినిమా యాక్టరొచ్చారంటా తొంగి చూసిన ఆ ముగ్గురూ, 'ఎవరూ లేరెహే' అంటా వెనకడుగులు వేస్తున్నారు.

కారులోంచి బయటకి దిగిన నేను ఆ మేడ ముందున్న చెరువు దగ్గర కెళ్తుంటే నా వెనకాలే వచ్చినా మనిషి, "ఏక్టర్లెవరొస్తారండీ?" అన్నాడు.

"ఎవరో వస్తార్లేగాని సినిమాలు బానే చూస్తావా?" అన్నాను.

"చూస్తానండి... మా జనాలు చిరంజీవి సినిమా లంటే ఎగబడతారుగాని నేను మట్టుకి క్లాసు సినిమాలే చూస్తానండి," అన్నాడు.

"ఈ మధ్యేం చూసేవు?"

"మొన్న తణుకొచ్చిన గీతాంజలి మూడుసార్లు చూసేనండి..." అంటే జుజుమురా కథ చెప్పేను.

ఇదేంటి అచ్చం ఆ గీతాంజలి సినిమా కథలాగుం దంటే, "అది తర్వాత చెపుతాను," అన్నాను.

"అవునండి. ఈ స్టోరీ ఏంటీ? మీ బొమ్మలు కొంచెం క్లాస్ గదా మరి," అన్నాడు.

"ఏం పని చేస్తావ్?"

"తణుకు పాలకేంద్రంలో పనిచేసేవోడ్ని. ఇప్పుడది మానేసి పొద్దుటే కూరగాయలు అలంపురం ఏసు కెళ్తన్నాను."

"నీ పేరేంటీ?"

"దండంగి ఈశ్వరుడు."

వెనక్కి తొంగి చూసేను. ఒకో వెహికిలూ వచ్చాగు తుంది. మొదటిరోజు గాబట్టి అంతా సెటిలయ్యి ఫస్ట్ షాట్ తియ్యడానికి పదిగంటలకి తక్కువవ్వదు. అతన్ని దగ్గరకి పిల్చి, "ఈ సినిమా కథ చెపుతాను కొంచెం వింటావా ఈశ్వరుడూ?" అన్నాను.

"భలేవోరే... ఇలాగొచ్చి కూర్చోండి," అంటుంటే ఆ సపోటా చెట్టు కిందకి జేరేం.

ఈ కోనాల ఊళ్లోనే అదిగో కనిపిస్తుందే మేడ. దాని యజమాని పేరు వరహాలరాజు. సీతారావమ్మ అతని భార్య. హైమ అని వాళ్ల అయిదేళ్ల ఏకైక కూతురు అంతర్వేది తీర్థంలో తప్పిపోయింది. అప్పట్నుంచీ మతిస్థిమితం తప్పిన సీతారావమ్మ ఒక రబ్బరుబొమ్మకి గౌను తొడిగి నగలేసి అదే వాళ్ల హైమ అనుకుంటూ ఆ బొమ్మకి అడ్డమైన చాకిరీ చేస్తుంది. ఊళ్లో అంతా ఆ బొమ్మే హైమ అంటూ ఆ మతిలేని ఆ మనిషిని తృప్తిపరుస్తున్నారు. అయితే ఈ సీతా రావమ్మగారికి చంటి అనే తమ్ముడున్నాడు. వాడొట్టి దొంగ. టౌనులో వున్న భాగ్య అనే ఒక నర్సుతో ఈ చంటిగాడికి సంబంధం వుంది. ఏలేశ్వరం మనిషైన రంగారావుకి బోల్డంత అప్పుండడం వల్ల వడ్డీ కట్టడం కనాకష్టమైపోతుందీ చంటిగాడికి. దాంతో అక్కగారిం ట్లోకి జేరి చిల్లర మల్లర దొంగతనాలు మొదలెట్టేడు.

అలాంటి భార్యా, బామ్మరిదీ వున్న వరహాల రాజుకి ఎదురింటి పోస్ట్ మేష్టారైన శంకరం ప్రాణ మిత్రుడు. ఎప్పుడు కలుస్తారో, గొడవపడి ఎప్పుడు విడి పోతారో తెలినాళ్లు, ఒకళ్లు లేకుండా ఒకళ్లుండలేరు.

ఇంకా శంకరం మేష్టారి విషయానికొస్తే, ఎప్పుడో ఒక మంత్రసాని చేసిన పొరపాటు వైద్యం వల్ల, ఆయన భార్య జానకమ్మకి ఈ జన్మకి గర్భమొచ్చే అవకాశం లేకుండాపోయింది.

ఇలాంటి పరిస్థితుల్లో ఈ కోనాల గ్రామంలోకి పోస్ట్‌మేన్ ఆదినారాయణ ద్వారా దిగిన వేణు అనే ఒక కుర్ర ఆరెంపీ డాక్టర్‌కి మేజిక్కులు చెయ్యడం ఒక హాబీ. అవి చేస్తా అందర్నీ వినోదపరిచే ఆ వేణు మంచి హాస్యప్రియుడు.

శంకరం మేష్టారింట్లో గెస్ట్‌లా దిగిన వేణు ఊళ్లో చాలామందికి చాలా రకాల వైద్యాలు చేస్తున్నాడు.

నూతిలో పడిపోయిన మతిలేని సీతారావమ్మకి వైద్యం చేసి బతికించేడు. ఇవన్నీ చూస్తున్న శంకరం మేష్టారి దంపతులు ఆ వేణుని సొంత కొడుక్కంటే గొప్పగా చూసుకోవడమే గాకుండా దత్తత చేసేసు కోవడంతో నిజంగా ఆళ్ల సొంత కొడుకైపోయేడు.

ఊళ్లో అందరికీ ఆప్తుడైపోయిన వేణు, చంటి చేసిన దొంగతనం పట్టేసుకున్న కారణంగా ఆడికి మట్టుకు విలను.

అటుపక్కన వేపుకు తినేస్తున్న అప్పులవాళ్లు, పట్నంలో వున్న నర్సు భాగ్యని పోషించడాలు- ఈ ఖర్చులకి ఇంట్లో దొంగతనాలు చేద్దామంటే మేజిక్కులు చేసి పట్టేసుకుంటున్నాడీ వేణు.



నీళ్లలోంచి బయటపడేసిన చేపలా కొట్టుకుంటున్న చంటి దగ్గరకొచ్చిన ఆ పోస్ట్‌మేన్ ఆదినారాయణ, "చిన్నప్పుడు అంతర్వేదిలో తప్పిపోయిన మీ అక్క కూతురు హైమ ఇప్పుడు ఇంటికి తిరిగొచ్చేసి నిజమైన కూతుర్నే అని నమ్మించిందనుకో... ఆ తర్వాత ఎలాగుంటదీ?" అన్నాడు.

"ఎలాగుంటదీ?" అడిగేడు చంటి.

"నిజమైన కూతురు అని నమ్మిన ఈ అమాయకులు ఆ పిల్లని నీకిచ్చి పెళ్లి చేస్తారు. అప్పుడీ లక్షల ఆస్తి నీ సొంతమైపోద్ది. ఎలాగుంది నా ఐడియా?" అన్నాడు.

బాగుందని చంటి అన్నాకా తన ప్రేయసి భాగ్యతోపాటు డ్రామా ఆడ్డానికి పట్నంలో చాలామంది అమాయిల్ని చూసేరుగానీ ఎవరితోనూ సెట్టవ్వలేదు.

ఆ శీతాకాలం చల్దిపొద్దు వేళ... ఆ తెల్ల జట్కా బండిలో తెల్లచీర కట్టుకుని, ఈ కోనాల ఊళ్లోకి దిగిన ఆ అమ్మాయి సరాసరి ఈ వరహాలరాజుగారి మేడ గేటు తోసుకుంటా లోపలికొచ్చేసింది.

వీధి అరుగు మీద పడక్కుర్చీలో కూర్చున్న వరహాలరాజుకేం అర్థం గాటంలేదు.

వచ్చినా తెల్ల చీరమ్మాయి మండవా అంతా కలతిరిగేస్తా, అవన్నీ తనకెపుడో తెల్సినట్లు ఒకటే సంబరపడి పోతా, లోపలి కెళ్లిపోయి చిన్నప్పుడు తను పడుకున్న పందిరిపట్టి మంచమెక్కేసి కాళ్లూపేస్తుంది, చేతులెగరేస్తుంది, సంబరంగా నవ్వేస్తుంది.

చూస్తున్న రాజుగారు అయోమయంలో పడిపోయేడు.

గబగబా మేడ మెట్లెక్కేసి పైనున్న బాల్కనీలో ఆ ఇత్తడి గొలుసుల ఉయ్యాలెక్కేసి ఉయ్యాలా జంపాలా అని పాడేసుకుంటా వుంటే మృదువుగా ఆపినా వరహాలరాజు, "ఎవరమ్మా నువ్వు?" అన్నాడు.

"మీరెవరూ?" అందా అమ్మాయి.

"నా పేరు వరహాలరాజు," అన్నాడో లేదో సంబరంగా గెంతేసినా అమ్మాయి, "నాన్నా," అంటా కౌగలిం చేసుకుందతన్ని.

అదంతా చూసిన ఇంట్లో జనం, ఎదురింటి శంకరం మేష్టారూ ఆ అమ్మాయి చుట్టూ మూగిపోయి రకరకాల ప్రశ్నలేస్తున్నారు. అందరికంటే ఎక్కువగా ఆ చంటి అడుగుతున్నాడు.

పరమ ప్రశాంతమైన నవ్వుతో అందరికీ సమాధానాలు చెప్తుంది. అడ్డదిడ్డంగా అడిగేస్తున్నా చంటితో ఓపిగ్గా మాటాడ్తుంది.

"ఆఖరి ప్రశ్నమ్మా... చిన్నప్పుడు మెడలో మీ అమ్మ వేసిన నగ ఇప్పటికీ నీ దగ్గరుందన్నావు. అదో సారి చూపిస్తావా?" అన్నాడు ఆదినారాయణ.

అంతే... తన మెడలో దాచుకున్న ఆ నగని తీసి చూపించేటప్పటికి అంతా ఉబ్బితబ్బిబ్బయిపోయేరు. పిచ్చిదైన ఆ సీతారావమ్మకి మన హైమ వచ్చిందని చూపిస్తే ఇన్నాళ్లు ఎత్తుకుంటా తిరిగినా బొమ్మని వదిలేసి హైమని కౌగలించేసుకుంది .

చూస్తున్న చంటీ, ఆదినారాయణా వాళ్లేసిన ప్లాను ఫలించినందుకు పెద్ద లెవల్లో షేక్‌హాండ్స్ ఇచ్చేసుకున్నారు.

వాళ్లమ్మాయి హైమ తిరిగొచ్చిన ఈ శుభ సందర్భంలో ఊరందర్నీ పిల్చి సంతర్పణ చేసేస్తుంటే ఆ జనం మధ్యలో వున్న హైమా, వేణూ ఒకళ్లనొకళ్లు రెప్పార్పకుండా చూసుకోవడం మొదలెట్టేరు.

అంటా ఆ దండంగి ఈశ్వరుడికి కథ చెప్పుకుంటా పోతుంటే అక్కడికొచ్చిన అసిస్టెంటు డైరెక్టరు బాలకృష్ణ, "అంతా వచ్చేసి డ్రస్సులూ మేకప్పులూ వేసేసుకున్నారండి," అనడంతో చెప్పడం ఆపిన నేను, "మిగతాది రేపొద్దుట చెప్పుకుందాం," అన్నాను.

"అది కాదండీ. కథ మంచి పాకంలో పడబోతుందన్న టైములో ఆపేసేరు. ఇప్పుడు నా పరిస్థితేంటీ?" అన్నాడు.

"రేపొద్దుటే వచ్చేస్తాను. అప్పటిదాకా ఆగు," అన్నాను.

"ఇక్కడేనాండీ?"

"ఎక్కడో అక్కడ."

"మీరలాగనేస్తే చాలా కష్టమండీ," అంటుంటే అతన్నేం పట్టించుకోకుండా మా జనాలున్న ఆ మున్సబుగారి మేడ దగ్గరకెళ్తే ఎదురొచ్చిన అసోసియేట్ వెంకటేశ్వరరావు తియ్యబోయే సీనిచ్చేడు. చదువుకుంటా ఆ వీధిలోకొచ్చేను.

నా వెనకాలే వచ్చిన హరి అనుమోలు నేను చెప్ప బోయే షాట్ గురించి ఎదురుచూస్తున్నాడు.

"ఫ్రేమ్‌కి ఎడం పక్కనించి సామాన్లున్న జట్కా వస్తుంటే దానిముందు సైకిల్ తొక్కుతున్న రాళ్లపల్లి ముందు కూర్చున్న శ్రీరామ్ షేవ్ చేసుకుంటా వస్తే లెఫ్ట్‌లో ఉన్న ఆ జమ్మిచెట్టు చప్టామీద కోట శ్రీనివాస రావు, సోమయాజులుగారు వాళ్ల ముందు జనం," అంటుంటే కెమెరా అసిస్టెంట్‌ని పిల్చి కెమెరాలో వెయ్యాల్సిన లెన్స్ చెప్తున్నాడు హరి.

తక్కినవాళ్లు ఆర్టిస్టుల్ని పిల్చే పనిలో ఉంటే, "దెబ్బలాడుకోకండి అన్న డైలాగు చెప్పే ఆర్టిస్టెవరూ?" అన్నాను.

ఒకతన్ని చూపించిన వెంకటేశ్వర్రావు, "ఇతని పేరు కేతా నారాయుడు. తణుకు నించొచ్చాడు. డైలాగ్ బాగా ప్రాక్టీస్ చేసేడండీ," అన్నాడు.

మొదలైన షూటింగ్ స్పీడందుకుంది. ఆవేళ ఎండలేదసలు. షాట్ చెపుతున్నపుడు నా ఎడం మోచేతికి ఎవరో తగిల్తే తలతిప్పి చూసేను.

నవ్వుతా ఆ దండంగి ఈశ్వరుడు.

షూట్ చేస్తా పక్కకో వెనక్కో చూసినప్పుడల్లా కనిపిస్తున్నా ఈశ్వరుడ్ని చూస్తుంటే స్వాతిముత్యం సినిమాలో నా ఉద్యోగం అంటా ఎక్కడబడితే అక్కడ తగిలే కమలహసన్ గుర్తుకొస్తున్నాడు.

ఆ వరహాల్రాజు వేషమేసే కోట శ్రీనివాసరావూ, శంకరం మేష్టారి కారెక్టరు చేస్తున్న జె.వి.సోమయాజులు గారు షాట్‌లో చేస్తుంటే వాళ్లు తప్ప, కారెక్టర్లు కనిపించడంలేదు, మరి.

ఎస్టాబ్లిష్ అయిన ఆర్టిస్టుల్ని పెట్టుకుంటే వచ్చే సమస్య ఇదే. మరి ఇదే సోమయాజులుగార్లో ఆనాడు ఒక్క శంకరశాస్త్రే కనిపించేవాడు. విచిత్రం ఇప్పుడూ ఆ శాస్త్రిగారే కనిపిస్తున్నాడు తప్ప శంకరం మేష్టారు కనిపించడం లేదు నాకు. ఆలోచిస్తా పనిచేస్తుండగా ఆ సీన్ పూర్తవడంతో పాటు లంచ్ టైము కూడా అయ్యింది. నన్నే ఫాలో అవుతా వస్తున్న ఈశ్వరుడ్ని, "నాతో పాటొచ్చి భోజనం చెయ్యి," అన్నాను.

"మా ఇల్లు పక్క వీధిలోనే. ఇప్పుడే తినేసొచ్చే స్తాను," అంటా పరిగెట్టుకెళ్లినోడల్లా ఇక్కడ మా భోజ నాలవకుండానే ఉరుకులు పరుగుల మీదొచ్చేసేడు.

"మధ్యాన్నం ఎక్కడా?" అన్నాడు హరి.

"అదిగో ఆ గుళ్లో," పొద్దుటే వెళ్లినా చెరువుగట్టు మీద సపోటా చెట్టు వేపెళ్తుంటే ఆ ఈశ్వరుడు, "మీరిప్పటిదాకా చెప్పిన కథలో అంత పెద్దోడైన హీరో ఆరెంపీ డాక్టర్ని, ఆ శంకరం మేష్టారూ భార్యా దత్తత తీసుకోవడం బాగోలేదండీ నాకు. ఒక్క సినిమాల్లో తప్ప, రియల్ లైఫ్‌లో అంత పెద్దోడ్నెవరూ దత్తత తీసుకోరు గదండీ?" అన్నాడు.

నేనేం మాట్లాడలేదు.





"ఇందాక విన్నపుట్నుంచీ ఇదే పాయింట్ నన్ను పట్టి పీకేస్తుంటే ఇంకాగలేక ఇప్పుడడిగేసేనండి," అన్నాడా ఈశ్వరుడు.

"నువ్వు చెప్పింది నిజమేగానీ ఈశ్వరుడూ, మా పసలపూడిలో నిజంగా జరిగింది మరి," అన్నాను.

"ఇలా పెద్దోడ్ని దత్తత తీసుకున్నారాండీ?" అన్నాడు.

"అతనికి పెళ్లి కూడా అయిందనుకుంటాను. నల్లమిల్లి వీరెడ్డిగారని ఆ దత్తత తీసుకున్నాయన రెడ్లు. తీసుకోబడ్డతను కోమట్లు," అంటా ఆగేను.

"ఏమోనండీ... నిజంగా జరిగిందానికంటే కల్పించిందే బాగుందనిపిస్తుందొకోసారి. మీరిప్పుడు చెప్పేది అలాగే వుంది నాకు," అన్నాడు ఈశ్వరుడు.

ఆలోచిస్తున్న నాకు, 'అతనన్నది నిజమే!' అని అపుడనిపించింది. ఆలోచిస్తా ముందుకెళ్తుంటే, 'ఈ లెక్కన క్లైమాక్స్ వింటే అసలాపుకోలేడేమో ఈ ఈశ్వరుడు. కాని, ఆ క్లైమాక్సే గదా ఈ స్వరకల్పన కథ?' అనుకుంటా మధ్యాన్నం షూట్ చెయ్యబోయే ఆ గుడిపక్కకి బయల్దేరేను.

*

షూటింగయి పోయేకా ఆ కోనాల వూళ్లోం చొచ్చిన నేను ఆ పంపుషెడ్డు ముందు కలదిరుగుతున్నాను. కరెంట్ పోవడంతో లోపల పెట్టడానికి చంటియ్య పట్టుకెళ్తున్న హరికెన్ లాంతర్ని చూస్తున్న నేను, 'ఎన్నాళ్లయిందీ దీన్ని చూసీ,' అనుకుంటుండగా నా దగ్గరకొచ్చిన చంటియ్య, "ఈ ఎదవ కరంటు ఎపుడొస్తదో, ఎపుడు పోద్దో తెల్దండి. మా ఇంట్లో ఇందాక పితికిన గేదె పాలున్నాయి. టీ పెట్టించనా మా ఆవిడతోటి?" అన్నాడు.

'ఆ మనిషి పెట్టే టీ ఎలాగుంటదో,' అనుకుంటా పెట్టమంటా ఆ పంపుషెడ్డుని ఆన్చి వున్న నా గదిలో కెళ్లేను. మిలుక్ మిలుక్మంటా వెలుగుతుందా హరికెన్ లాంతరు. ఇప్పుడీ చీకట్లో ఏంచెయ్యాలో తోచని నాకు ఆ మధ్య వర్ణమాల పంపించిన ఒరియా అనువాదం కథ స్మశాన కుసుమం చదవాలనిపించి లేచేను.

అసలీ చీకట్లో స్మశానం కథేంటి?

ఏమో... చదవాలనిపించింది మరి.

పాఢా బసంత్ అగ్రహారంలో ఉండే ఆ జగ్గూ తియాడీ వృత్తి శవాల్ని కాల్చడమే. అయినా గంజాయి తాగాకా ఆ కిక్కులో మద్దెల వాయిస్తాడు. కీర్తనలు పాడతాడు. ఊళ్లో కలరా వచ్చినప్పుడు కుప్పలు తిప్పలుగా శవాలు. ఊపిరాడనంత పనా జగ్గూ గాడికి. అంతా ఆడ్ని బతిమాలేవాళ్లే.

స్మశానంలో నిండుగర్భిణి శవంగాని వస్తే కాస్త పనెక్కువ జగ్గూగాడికి. పొట్టకోసిన శవం కడుపులో బిడ్డని ఇంకో చిన్ని చితి పెట్టి కాలుస్తాడు. మంట బాగా వచ్చి పైకి లేస్తుంటే ఆ బిడ్డ శవాన్ని కూడా ఈ శవం మీదేసేస్తాడు.

ఊళ్లో ఉన్న ముసలి జరియామా కోడలు చచ్చిపోయింది. పనికోసం కలకత్తా వెళ్లి అప్పుడప్పుడూ ఉత్తరాలు రాసిన కొడుకు మళ్లీ రాయలేదు. మళ్లీ రాలేదు. ఆ మనిషి కోసమే ఎదురుచూస్తా ఎన్నాళ్లనించో పడున్న ఆ కోడలికి ఊళ్లో ఎవడివల్లో కడుపొచ్చింది. అది పోగొట్టుకోడానికి ఏదో నాటుమందు మింగిన ఆ కోడలు చచ్చిపోయింది.

అక్కడి కొచ్చిన జగ్గుతో, "నా దగ్గరున్న డబ్బుల్తో శవం పడించడానికి పుల్లలు అయ్యా కొనేసేను. ఇవ్వడానికి డబ్బుల్లేవు. శవం ముక్కుకున్న బంగారపు

ముక్కుపుడక లాక్కుని శవదహనం చెయ్యి బాబూ," అంటా కోటి దండాలు పెడ్తుందా పండు ముసల్ది

చూడ్డానికొచ్చిన జనం, "కడుపులో బిడ్డని చంపు దామని మందు తాగింది ఈ పాపాత్మురాలు. చూడు ఎలా కొట్టుకు చచ్చిందో," అంటా గొణుక్కుంటు న్నారు.

ఏ చప్పుడూ లేని ఆ స్మశానంలో కాల్తున్న ఆ గర్భిణీ శవం మీద పడ్తున్న వెన్నెల్ని చూస్తున్న ఆ జగ్గూ తియాఢీ, 'ఇంకొకళ్ల గురించిలా ఆలోచించకండి. అసలు మనిషి మనిషిని సరిగ్గా అర్థం చేసుకోగలడా?' అనుకుంటున్నాడు.

కథ చదవడం అయ్యింది.

కరెంటింకా రాలేదు.

గాలి కూడా ఆడ్డం లేదు.

లోపలికొచ్చిన చంటియ్య సొట్టలు పడున్న టీ గ్లాసుతోబాటు, ఆ సత్యవాడ పోస్ట్‌మేన్ ఇచ్చెళ్లిన ఉత్తరం కూడా ఆ కిటికీ గూట్లో పెట్టేసెళ్లేడు.

వర్ణమాల దగ్గర్నుంచొచ్చిన ఆ నీలం రంగు ఉత్తరం చింపి చదువుతున్నాను.

మనం కలిశాకా ఇలాగెప్పుడూ అడగలేదు మిమ్మల్ని. ఇంకెప్పుడూ అడగను కూడా... ఆ వూళ్లో షూటింగ్ అయ్యేకా ఎట్టి పరిస్థితుల్లోనూ అరకు రావాలి మీరు. అప్పటివరకూ రెండు మూడు రోజులకో సారి, మీకు ఉత్తరం వస్తూనే ఉంటుంది నా దగ్గర్నించి.

ఇట్లు

వర్ణమాల

చదివిన నాకు ఏంటేంటో అనిపిస్తుంది. అర్థం పర్థం లేనివే అవ్వొచ్చు. ఏంటేంటో ఆలోచన్లు. అలా ఆలోచిస్తున్న నాలో ఒక ప్రశ్న పొడుచుకుంటా, దూసు కుంటా వచ్చేస్తుంది. అదేంటంటే...

అసలీ వేళప్పుడీ 'స్మశాన కుసుమం' కథ చదవాలని నా కెందుకనిపించిందీ??? అనుకుంటా ఆ వేళ డేటు చూసుకుంటే అక్టోబరు 10 అని తెల్సింది.

పడుందామని కళ్లు మూసుకున్న నాకు ఆ సచ్‌రౌత్ రాయ్ వర్ణించిన స్మశానమే కనిపిస్తుంది. దాని నడిమధ్యలో నేనిపుడు పడుకున్న మంచచేసినట్టని పిస్తుంది. అల్లం శేషగిరిరావుగారు అడవుల్లో కల దిరిగినట్లు ఆ రాయ్‌గారు స్మశనంలో ఉన్నాడా? రాత్రుళ్లక్కడ పడుకుని కూడా వుంటాడనుకుంటా. అసలు నిజంగా జరిగినియ్యో లేదోగాని... ఇంకా ఏంటేంటో ఊహించుకుంటా ఎప్పుడు జారేనో నిద్ర లోకి నాకైతే తెలీదు.

*

అన్నం కంచం ముందు కూర్చోబోతున్న ఆ వేణుకి ఎవడో నిక్కరేసుకున్నోడొకడొచ్చి మా మేన మామ కడుపునొప్పితో గిలగిలా కొట్టేసుకుంటన్నా డంటా ఏడుస్తుంటే తన మెడికల్ కిట్టు పట్టుకుని వాడెనకాల పరుగెట్టేడు.

ఆ కోనాల ఊరు దాటేసేకా పచ్చదనంతో నిండి పోయిన కొబ్బరితోట చూస్తున్న వేణు పరమ పొంగి పోతున్నాడు. చెట్ల కాండాల దగ్గరా, కొమ్మల మీదా రకరకాల దిష్టిబొమ్మలు. చాలా కామెడీగా వున్న వాటి దగ్గర కెళ్లి, కుదిపి, కదుపుతా నవ్వుకున్న వాడల్లా ఒక్కసారి కంగారుపడ్డాడు.

ఏదో వట్టి గడ్డి కుక్కి బట్టలూ బూట్లూ తొడిగి పైన మట్టి పిడతలు పెట్టేరనుకుంటన్నా బొమ్మలు కదలడం మొదలెట్టినియ్యి.

కంగారుగా రెండడుగులు వెనక్కేసేడో లేదో అచ్చం బొమ్మల్లాగున్నా మనుషులు వేణు మీద కొస్తున్నారు.

ఏదో తేడా వుందనుకున్న వేణు ఇంకా వెనక్కే స్తున్నాడు అడుగులు.

అతని చుట్టూ మూగిపోయినా దిష్టి బొమ్మ లోళ్లు దడికట్టేసి మీది మీదికొచ్చేస్తుంటే పెద్ద జంపొకటి చేసి బయటపడ్డాడు.

దాంతో పెద్ద పెద్ద అంగలేసుకుంటా మీదికొచ్చే స్తున్న ఆ బొమ్మ మనిషి కాళ్లలోంచి దూరిపోయి బయటకొచ్చేసాకా, తన మేజిక్ మహిమతో ఒక నల్లటి కర్రని సృష్టించి వాళ్లని చావగొట్టే ప్రయత్నం చేస్తుంటే

అవలీలగా దాన్నందుకుని విరిచేసినొకడు ఒకే ఒక్క తన్ను తన్నేటప్పటికి గాల్లోకెగిరి ఒక చెట్టుకి వేలాడుతున్నాడా వేణు.

దాంతో పండిన పళ్లు దుళ్లగొట్టేస్తున్న టైపులో చెట్టుని తెగ వూపేస్తున్నారాళ్లు.

"దూకడం రాదు కింద పాకడం తప్ప, ఉపకంద్రా బాబూ ఒరేయ్," అనరుస్తున్నా వినడం లేదాళ్లు.

ఎలాగో మొత్తానికి కిందకి దూకేసి పరుగెట్టబోతుంటే వచ్చినా పొడుగాటోడు ఒక్క తన్ను తన్నేటప్పటికి ఎగిరెళ్లి మేస్తున్న గొర్రల మంద మీద పడేటప్పటికి తొక్కుకుంటూ వెళ్లిపోతున్నాయవి.

మీద మీద కొచ్చేస్తున్నా పిడత మొకాలోళ్లనించి రక్షించుకోడానికి తన మేజిక్కులు మొదలెట్టేడు.

హయత్ అనే ఆ మద్రాసు ఫైట్ మేష్టారు లేస్తుంటే మధ్యలో దూరుతున్న నాకు అచ్చం ఆ స్వాతి ముత్యంలో కమలహసన్‌లాగ తెగ అడ్డొచ్చేస్తున్నా మనిషితో, "ఇదిగో ఈశ్వరుడు తర్వాత కథ నీకు నెమ్మదిమీద చెపుతానుగాని అడ్డురాకు," అంటన్నాను.

"నేనిక్కడున్నానండీ..." నారింజకాయ ఒలుచుకుంటూ దూరంగా నిలబడున్నాడా ఈశ్వరుడు.

మరి ఈడెవడూ అని చూస్తే లావుగా మాసిన పంచా, లూజు చొక్కాతో నిలబడున్న ముప్పయ్యేళ్ల మనిషి.

"నేను తాడేపల్లిగూడెం నించొచ్చేను. పౌరోహిత్యం చేస్తానండీ," అన్నాడు.

"మేవిక్కడ షూటింగ్ చేస్తున్నావండీ," అన్నాను.

"పౌరోహిత్యంతో పాటు సినిమాల్లో వేషాలు కూడా వేస్తుంటానండీ," అన్నాడు.

"ఇక్కడ ఫైటింగ్ జరుగుతుంటే నువ్వేం చేస్తావయ్యా వెళ్లు," అంటుంటే కదలకండా వెంటాడతానే ఉన్నాడతను.

ఒకపక్కనించి నవ్వొస్తుంది, ఇంకోపక్క నుంచి కోపమొస్తుంది. అక్కడ చూస్తుంటే చాలా హెవీగా కామెడీ ఫైటు జరిగిపోతుంది.

అలాగవుతున్న టైములో చాలా పెద్ద కేకలు, అరుపులు పరుగులెడతా వచ్చేస్తున్నా ఫైటర్లు, నన్నూ పరుగెట్టమంటున్నారు. విషయమేంటో తెలీక పరుగెడ్తున్న నా దగ్గరకొచ్చిన హీరో శ్రీరామ్ ఎందుకు పరుగెడుతున్నారన్నాడు.

"నాకూ తెలీదుగానీ నువ్వూ పరుగెట్టు," అంటే అతనూ పరిగెట్టడం మొదలెట్టేడు.

అలా పరుగెడతానే వెనక్కి చూస్తే ఇంతా అంతాగానంత స్పీడుగా తరుముకొస్తున్న తేనెటీగల గుంపు. ఆ ఈగలు కుట్టేసిన కొందరైతే పెద్దగా కేకలు పెడతా దొర్లేస్తున్నారు. ఇంతసేపూ నన్ను తిన్న ఆ లావుపాటి పౌరోహిత్యం చేసే శాస్త్రి ఇంక పరిగెట్టలేక దఢదఢమంటూ నీళ్లు పడుతున్న ఆ బోరింగు పంపు తొట్టిలోకి దూకేస్తా, "యాక్ట్ చేద్దామనొస్తే ఏంటండీ ఈ దారుణం?" అంటా ఏడుస్తున్నాడు. తర్వాత కాలంలో "గుర్తున్నానాండీ... ఇప్పుడు ఐరన్ లెగ్ శాస్త్రిని," అంటా కనిపించేడు కాని అది వేరే స్టోరీ.

లంచ్ టైమ్‌లో ఒళ్లంతా కుట్టేసిన తేనెటీగల దద్దుర్లని అరచేత్తో రుద్దుకుంటూ వచ్చిన దండంగి ఈశ్వరుడు, "రేపు షూటింగయిపోయి మీరెళ్లిపోయినా మేం మర్చిపోలేమండీ ఈ తరిమేసిన తేనెటీగల కామెడీ," అంటన్నాడు.

*

వాళ్ల మేడలోంచి బయల్దేరి, ఎదురుగుండా వున్న శంకరం మేష్టారి పెంకుటింట్లోకి ఉరుకులూ, పరుగుల మీదొచ్చిన హైమ, వేణుకోసం వస్తే దొడ్డి అవతలున్న ఆ చెరువులో ఈదుతా కనిపించేడు.

చాలా కోపమొచ్చేసిందా హైమకి. మట్టి బెడ్డలేసుకుని అతని మీదకి విసురుతా, "ఎదురింట్లో నేనొకర్తె నున్నానని ధ్యాసలేదు మీకు."

"ధ్యాస లేక కాదు. ఛాన్స్ రాక," అన్నాడు.

"మీరిలా నీళ్లలో కూర్చుని జపం చేస్తా వుండండి. ఛాన్సుగాదు షష్టిపూర్తి వస్తుంది," అంది.

"చాల్లేగాని, పెళ్లిగాని ఆడపిల్లలిలాంటి చోట్లకి రాకూడదు," అన్నాడు.




“వస్తే ఏమవుతుందో?”

“చాలా డేంజరవుద్ది.”

“ఆ డేంజరే నాకవ్వాలని ఉంది,” అనేటప్పటికి నీళ్లలోంచి దూసుకుంటా వచ్చేసిన వేణు, మెట్లమీద నిలబడి వున్న హైమని చాలా గట్టిగా కౌగలించేసుకుని, ఆ మనిషి తల్లో వున్న కడియం మల్లెపూలని తెగ వాసన చూసేస్తున్నాడు.

సరిగ్గా అదే టైముకి ఆ చెరువు అవతల గట్టు మీంచి ఆ ఎర్ర రంగు పెర్గ్యూసన్ ట్రాక్టర్ నడుపుకుంటా పొలాన్నుంచొస్తున్న వరహాలరాజు చూసేసేడు.

అలా చూడ్డంతో అవ్వలేదు. ఆ శంకరం మేష్టారి దగ్గరికొచ్చి చాలా పెద్ద పెంట చెయ్యడం మొదలెట్టేడు.

*

ప్రాణమిత్రుడు శంకరం మేష్టారూ వాళ్ల ఫేమిలి తన ఫామిలి ఇంకా ఊళ్లో జనం అందరితోపాటు చాలా ఖర్చుపెట్టి రిపేరు చేయించిన శివాలయాని కొచ్చిన వరహాల్రాజుగారికి చాలా ఘనంగా స్వాగతం చెప్పారా ఆలయం నిర్వాహకులు.

మూడు ప్రదక్షణాలు చేసేకా కొబ్బరికాయ కొడ్తున్న వరహాలరాజు పక్కనే నిలబడ్డ చంటి, “బావా అటు చూడు,” అంటే, ఆ రాతి పలకవేపు చూసేడు వరహాలరాజు.

దేవాలయ పునఃనిర్మాణానికి ధన సహాయం చేసిన దాత శ్రీ శంకరం మేష్టారు. చైత్రమాసం 1987 అని ఉంది. ధ్వజస్తంభం రాతిపలక మీద చెక్కిన ఆ అక్షరాల్ని వరహాలరాజుగారితో పాటు చదివిన శంకరం మేష్టారు ఆ కమిటీ మనిషి కేసి చూస్తా, “ఇదేంటయ్యా దేవుడికిచ్చిన డబ్బుకి పేర్లూ గోత్రాలూ ఎందుకూ?” అంటే “అది ఆనవాయితీ అండీ,” అంటా మర్యాదగా సమాధానం చెప్పేడతను.

లోపలేదో అనుకుంటా వింటున్న వరహాలరాజు “రాయనియ్యరా నష్టమేముందీ?” అంటుండగా, “అయ్యా రాజుగారూ! దైవదర్శనం చేసేసుకుందురు గాని రండి,” అన్న ప్రధాన పూజారి మాట వినిపించింది.

గర్భగుళ్లో కెళ్లి దణ్ణం పెట్టుకుంటున్న వరహాలరాజు కేసి ఒక రకం ఒంకర చూపు చూసిన చంటి,

'ఇది జస్ట్ బిగినింగ్ బావా!' అనుకుంటా వంకర నవ్వొకటి నవ్వుకున్నాడు.

ఇంటికొచ్చేకా ఆకివీడు నవారు మంచం మీద కూర్చుని ఆలోచిస్తున్న వరహాలరాజు దగ్గరకి జేరిన చంటి, "బొండాం కొట్టించమంటావా బావా?" అన్నాడు.

ఎటో చూస్తా ఆలోచిస్తున్న వరహాల్రాజు, "వద్దులేరా," అన్నాడు.

"తల కొట్టేసినంత పనయ్యాక ఇక బొండమెందుకులే..." అనేటప్పటికి ఆ చంటినే చూస్తా వుండిపోయేడా రాజుగారు.

గొప్పగా నీతులు చెప్పేవాడిలా గొంతు మార్చిన చంటి, "స్నేహమో స్నేహమో అంటా ఇల్లిచ్చి, ధాన్యం కొలిచి నీ కాలిగోటికి గూడా సరిపోనోడ్ని నెత్తి నెక్కించుకున్నందుకు బాగానే కొట్టాడు మేకు," అన్నాడు.

ఏదో ధ్యాసలో వున్న రాజు, "ఎవర్రా?" అన్నాడు.

గొంతులో వెటకారాన్ని బాగా పెంచిన చంటి అదోలాగ నవ్వేస్తా, "ఈశ్వరుడు," అన్నాడు.

అప్పటికర్థమైన రాజు ఆ చంటినే చూస్తుంటే, "అదే ఆలయ పునర్నిర్మాణానికి భూరి విరాళమిచ్చిన దాత, శ్రీ శంకరం మేష్టారు... తేరగా వస్తే ధారగా నేనూ పోస్తానండీ," అంటా ఎక్కిస్తుంటే, అవి లోపలోపక్కన పనిచేస్తున్నా, "నోర్ముయ్యరా. ఎవరి పేరుంటే ఏంటి?" అన్నాడు వరహాలరాజు.

దాంతో ఆవేశంగా పైకి లేచిన చంటి, "అనేసి నువ్వు అనగలిగేవుగాని, నీ పేరుంటే బాగుంటదని తను అనగలిగేడా?... ఒక కంచంలో తిని, ఒక మంచమ్మీద పడుకున్నంత మాత్రాన ఒక రకం బుద్ధులు రావు బావా! పక్కోడ్ని చూసైనా మనం లౌక్యం నేర్చుకోవాలి. ఇవాళ శంకరం మేష్టారిగారి పేరు కేవలం ఆ దేవాలయం గోడల మీదకి మట్టుకి ఎక్కింది. రేపట్నుంచి ఆస్తి దస్తావేజుల మీదకెక్కినా ఆశ్చర్యపోవక్కరలేదు," అనేటప్పటికి ఆలోచించడం మొదలెట్టిన వరహాలరాజు, 'ఇన్నాళ్లు ఏమో అనుకున్నాను. ఈ చంటి చెప్పిందాంట్లో కూడా చాలా యదార్థం ఉంది సుమా!' అనుకుంటుంటే ఈలోగా ప్రధాన పూజారితో పాటొచ్చిన ఆలయ కమిటీవాళ్లు, "నమస్కారం రాజుగారూ!" అన్నారు.

అడ్డం తగులుకున్న చంటి, "ఏదో పని మీదొచ్చినట్టున్నారు?" అన్నాడు.

"అవునండీ... ఆలయం మరమ్మతులకి తమరిస్తానన్న మిగతా డబ్బు కూడా ఇచ్చేస్తే..." అంటున్నాళ్లని ఆగమంటా చెయ్యి చూపిస్తా, "ఇక్కడెవరూ కుప్పపోసుక్కూర్చోలేదు. ఆ దాతగారిది ఎదురిల్లు. అక్కడి కెళ్లండి," అంటా చంటి అంటుంటే ఉలుకూ పలుకూ లేకుండా అలా కూర్చుండిపోయేడా వరహాల రాజు.



దాంతో ఇది రాజుగారి మాటే అనుకున్న ఆ జనాలు ఇంకో మాట మాటాడకుండా వెనక్కెళ్లిపోయేరు.

పొద్దుట్నుంచీ నా కూడా కూడానే వున్న ఆ ఈశ్వరుడు, "ఇవ్వేళ క్షణం తీరిక లేదు మీకు. రేపొద్దుటొచ్చేస్తానులెండి," అంటా వెళ్లిపోయేడు.

ఐపోలేదింకా...

## తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# బాలల నవలలకు ఆహ్వానం - 2025

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) తెలుగు భాష సంరక్షణ, పరివ్యాప్తి కోసం వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో పిల్లల పుస్తకాలను ప్రోత్సహించడం కోసం పదేళ్లు పైబడిన బాలల కోసం నవలలను ఆహ్వానిస్తోంది.

### ఈ కార్యక్రమ వివరాలు :

**రూపం:** నవల, సచిత్ర నవల లేదా కామిక్ స్ట్రిప్/ గ్రాఫిక్ నవల, కథా గుచ్ఛం (ఇందులోని పాత్రలు మారకుండా కథలు స్వతంత్ర ఎపిసోడ్‌ల లాగా ఉండాలి).

**అంశం:** ఆధునిక సాహస, హాస్య, కాల్పనిక విజ్ఞాన (modern day adventure, mystery, humour and science fiction), సమకాలీన సమాజంలో కౌమార వయస్సు బాలలు (coming of age).

**ఉద్దేశం:** పిల్లల్లో పఠనాసక్తిని, పుస్తకాలు చదవటాన్ని, పుస్తకాల పట్ల ఇష్టాన్ని పెంపొందించడం.

**పారితోషికం :** ఎంపికైన ఐదు నవలలకు ఒక్కొక్క దానికి పదిహేను వేల రూపాయల చొప్పున పారితోషికం.

### నియమ నిబంధనలు

1. **2024 నవంబరు 30 లోపు అందేలా రచనలు పంపాలి.**
   యూనికోడ్/ అను ఫాంట్‌లలో టైపు చేసిన ప్రతులను పంపించాలనుకున్న వాళ్లు **tana.mp.balalanavalalu2025@gmail.com** కి పంపించాలి. రాతప్రతి పంపించినప్పుడు పోస్టల్ ఆలస్యానికి, చేరకపోవటానికి బాధ్యత మాదికాదు.
2. ఈ రచన తమ స్వతంత్ర రచన అని, దేనికీ అనుసరణ, అనువాదం కాదని, ప్రచురణ/ పరిశీలనార్థం ఎవరికీ పంపించి ఉండ లేదనీ, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదనీ పేర్కొంటూ హామీపత్రాన్ని తప్పనిసరిగా జతపరిచి పంపించాలి.
3. రచన అచ్చులో 1/8 డెమ్మీ సైజ్‌లో 80 పేజీల లోపు (కనీసం 10 వేల పదాలు) ఉండాలి. రచన పిల్లలను ఆకట్టుకుని, వారితో చదివించేదిగా ఉండాలి.
4. మీరు పంపించే రచన మీద మీ పేరు ఎక్కడా ఉండకూడదు. కవరింగ్ లెటర్ మీద ఉంటే చాలు. పోటీకి వచ్చిన ప్రతులకు కోడ్ నంబరు ఇచ్చి ఎంపిక నిమిత్తం జడ్జీలకు అందజేస్తాం.
5. 2025 ఫిబ్రవరి 28 నాటికి ఎంపిక అయిన నవలల వివరాలను ప్రకటిస్తాం.
6. ఎంపిక అయిన రచనలను తానా - మంచి పుస్తకం కలిసి ప్రచురిస్తాయి. రచయితకు 12 ముద్రిత ప్రతులను అందచేస్తాం. రచనలకు తగిన బొమ్మలు వేయించి, ప్రచురణకు అవసరమైనట్లుగా సవరించి ప్రచురించే బాధ్యత, అధికారం ప్రచురణకర్తలకు ఉంటుంది.
7. ఈ విషయంలో వివరణలకు **పి. భాగ్యలక్ష్మికి 94907 46614, వాసిరెడ్డి నవీన్ 98493 10560**కి ఫోన్ చెయ్యవచ్చు.
8. నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ స్టేట్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

### సూచనలు

1. పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం ఆహ్వానిస్తున్న నవలలు కాబట్టి భాష సరళంగా, చదివించేదిగా ఉండాలి. ప్రబోధాత్మకంగా ఉండకూడదు.
2. పిల్లల ఊహాశక్తిని, సృజనాత్మకతను పెంపొందించేవిగా రచనలు ఉండాలి.
3. సందర్భంలో తప్పనిసరి అయితే మినహాయించి ఇంగ్లీషు పదాలను ఉపయోగించకూడదు.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

**Email: tana.mp.balalanavalalu2025@gmail.com**

| | | | |
|---|---|---|---|
| **పి. భాగ్యలక్ష్మి** | **కన్నెగంటి చంద్ర** | **జంపాల చౌదరి** | **నిరంజన్ శృంగవరపు** |
| మంచి పుస్తకం | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | తానా అధ్యక్షులు |




### తానా సహకారంతో ప్రచురిస్తున్న

# కథ 2023 ఆవిష్కరణ

***ఈ కథాప్రయాణం కథ 1990తో మొదలైంది.
సంపాదకులు వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్.
ముప్పై నాలుగేళ్లుగా నిరాటంకంగా సాగుతోంది.
ఈ కథాసాహితితో తానా ప్రయాణానికి పాతికేళ్లు. 1999 నుంచి తానా ఆర్థిక సహకారంతో ఈ పుస్తకాలన్నీ తక్కువ ధరకు తెలుగు పాఠకులకు అందుతున్నాయి.
34వ సంకలనం కథ 2023 ఖమ్మంలో ఆవిష్కరణ జరిగింది.***



అక్టోబర్ 6, 2023 ఆదివారం. ఖమ్మం జిల్లా పరిషత్ హాలు సాహిత్యాభిమానులతో కిటకిటలాడింది. కథ 1990తో మొదలయ్యి ఇప్పటివరకు 34 సంకలనాలు ప్రచురించిన కథాసాహితివారి *కథ 2023* ఆవిష్కరణ సభ అది.

ఈ సభ ఖమ్మం జాషువా సాహిత్యవేదిక, ఆధ్వర్యంలో కవి, సాహిత్యాభిమాని, విద్యావేత్త రవిమారుత్ అధ్యక్షతన ప్రారంభమైంది. సమాజానికి, కథకి ఉన్న సంబంధాన్ని వివరిస్తూ కథా ప్రయోజనం గురించి రవిమారుత్ మాట్లాడారు.

కథాసాహితి సంస్థని, సంకలనాల ప్రయాణాన్ని కథాసాహితి సంపాదకులు వాసిరెడ్డి నవీన్ వివరిస్తూ, కథల ఎన్నికలో ఎటువంటి వివక్ష, ప్రలోభాలు ఉండవని, కథ మాత్రమే ప్రమాణమని చెప్తూ, మంచి కథలు ఎన్నికలో ఉన్న సాధకబాధకాలను గురించి మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా ఈ సంకలనాల ప్రచురణకు తానా అందిస్తున్న ఆర్థిక సహకారానికి, ఈ విషయంలో చొరవ చూపిస్తున్న జంపాల చౌదరిగారికి కృతజ్ఞతలు తెలిపారు.

సమాజంలో వస్తున్న అనేక మార్పులను కథకులు వస్తువులుగా ఎంచుకోవడంతో కథ భవిష్యత్తరాలకు చరిత్ర అవుతుందని *కథ 2023* సంకలనాన్ని ఆవిష్కరించిన ఆంధ్రజ్యోతి సంపాదకులు, ప్రముఖ విమర్శకులు కె. శ్రీనివాస్ అన్నారు. కథాసంకలనాల ఎన్నికలో ప్రాంతీయ సమతౌల్యం ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. 34 ఏళ్లుగా కథాసాహితితో ప్రయాణం చేస్తున్న ప్రముఖ కవి, ఈ సభకు ఆత్మీయ అతిథిగా విచ్చేసిన కె. శివారెడ్డి సమాజంలో వస్తున్న మార్పులన్నీ కథకులు తమ కథల్లో ఎప్పటికప్పుడు రికార్డు చేస్తున్నారని, ఒక




రకంగా ఈ సంకలనాల ద్వారా చరిత్ర రికార్డు చేయడమేనని అన్నారు.

ఈ సభను ఖమ్మంలో నిర్వహించడంలో ముఖ్యభూమిక వహించిన జాషువా సాహిత్యవేదిక అధ్యక్షులు, ప్రముఖ కవి, సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు కథాసాహితి ముప్పై నాలుగేళ్ల కృషి గురించి మాట్లాడారు.

రచయిత, ఉపన్యాసకురాలు పి. జ్యోతి కథ *2023*ను సమీక్షించారు. సంకలనంలోని 15 కథల సారాంశాన్ని, వాటిలో ప్రత్యేకతలను వివరించారు.

కథాసాహితి మరో సంపాదకులు, ప్రముఖ రచయిత, కవి, విమ్మకుడు పాపినేని శివశంకర్ కథల ఎన్నిక ప్రక్రియ గురించి సవివరంగా మాట్లాడారు. ఈ సంవత్సరం నుంచి సహాయ సంపాదకుడిగా సహకరిస్తున్న ఎ.వి. రమణమూర్తిని సభకు పరిచయం చేసారు. జాషువా సాహిత్యవేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు సభికులకు, ఆహుతులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ సంకలనంలోని పదిహేను మంది రచయితల్లో పదకొండుమంది 'రచయితలతో ముఖాముఖి' లో పాల్గొనడం విశేషంగా అందరూ భావించారు. సహాయ సంపాదకుడు ఎ.వి. రమణమూర్తి నిర్వహణలో రచయితలు కుప్పిలి పద్మ, కత్తి పద్మ, బెజ్జారపు రవీందర్, వేంపల్లె షరీఫ్, స్ఫూర్తి కందివనం, సుజాత వేల్పూరి, అనిశెట్టి శ్రీధర్, కె.వి. రమణరావు, దేశరాజు, ఛాయ మోహన్‌బాబు, పి. శ్రీనివాస్ గౌడ్ తమ కథానేపథ్యాన్ని క్లుప్తంగా వివరించడం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఈ సంకలనంలో అమెరికాలోని తెలుగు రచయితలు అఫ్సర్, పాణిని జన్నాభట్ల, శివ సోమయాజుల కథలు చోటు చేసుకోవడం విశేషం.



* ఆర్.వి. రామారావు

"ఒరేయ్ అబ్బాయ్ మేము ఇండియా వెళదా మనుకుంటున్నాము."

"ఏంటిది నాన్నా, ఇంత సడన్గా ఏంటీ యీ నిర్ణయం?"

"నా దేశం నన్ను గుంజుతున్నది, నేనూ అమ్మా చాలారోజులుగా అనుకుంటున్నాం."

"ఈ గుంజటం ఏమిటి నాన్నా- గుంజాటన ఎందుకు? నాకు నవ్వు వస్తున్నది నాన్నా."

చిరు మందహాసం చేసిన తండ్రి కరుణాకర రావు, "నీకు నవ్వు రావడం సహజం, తప్పులేదు. నా ఆలోచనకూడా తప్పుకాదు. మేము మనదేశం వెళ్లక దాదాపు పదేళ్లు దాటింది. మన హైదరాబాద్ గురించి విపరీతమైన ప్రచారం జరుగుతున్నది, 'విశ్వనగర మని, కేంద్రబిందువని అదని ఇదనీ..."

# మానవత



"నిజమే నాకు రావడం కుదరదు. మీ రిద్దరూ వెళ్తే యెక్కడ అవస్థ పడతారోనని మాకు భయం. అక్కడి వాతావరణానికి అడ్జెస్ట్ కావడం కష్టమవు తుందేమోనని మా కన్సర్న్."

అప్పుడే బయటికి వచ్చిన శ్వేత, "ఎందుకంత ఆలోచన కిరణ్, మామగారికి హైదరాబాద్ వెళ్లాలని బాగా ఇష్టంగా ఉన్నట్లుంది. దె అర్ మిస్సింగ్ హైదరాబాద్ వెరీ బాడ్లీ, టికెట్స్ బుక్ చెయ్యి కిరణ్. అలాగే రిటర్న్ కూడా!"

"రిటర్న్ టికెట్స్ ఇండియా నుండి బాగుంటుం దమ్మా శ్వేతా- మాకు అదే సౌకర్యం," అని అన్నారు కరుణాకర్‌రావు.

కృష్ణవేణి లోపలి నుండి, "డైనింగ్ టేబుల్ దగ్గర డిసైడ్ చేద్దాం, లోపలికి రండి. రౌండ్ టేబుల్ మీటింగ్ లాంటి వార్ రూమ్- వేడి వేడి కాఫీ తాగుతూ వేడి వేడి నిర్ణయాలు తీసుకోవొచ్చు."

"అత్తయ్యా మీరు మంచి మూడ్‌లో వున్నట్లు న్నారు ఇండియా వెళ్తున్నారానేగా? ముందు లోపలికి వెళదాం. కిరణ్ టికెట్స్ పొజిషన్ చూడు, యీనెల చివర నుండి వాతావరణం బాగుంటుంది."

*

జెఎఫ్‌కె ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి యుయస్ ఫ్లయిట్ సిద్ధంగా వుంది. చెకిన్ ఫార్మాలిటీస్ పూర్తిచేసుకుని క్రాఫ్ట్‌లోకి వెళ్లారు కరుణాకరరావు, కృష్ణవేణిల జంట. ఆ ప్రయాణం ఫ్రాంక్‌ఫర్ట్, ముంబైల మీదుగా హైదరాబాద్ చేరుతుంది. ఫ్రాంక్‌ఫర్ట్‌లో మళ్లీ చెకిన్ విధానంలో వీరికి కాల యాపన జరిగి విసుగనిపించినా ఓపిగ్గా వేచి మళ్లీ అడిగారు.

"యూ అర్ లక్కీ. యువర్ టికెట్స్ అర్ అప్‌గ్రేడెడ్, నవ్ యూ టూ విల్ బి ఇన్ బిజినెస్ క్లాస్. గో ఎండ్ ఎంజాయ్."

వారు చాలా ఆనందించారు. అన్నీ అనుకున్న రీతిలో జరగవన్నట్లు ముంబైలో కనెక్టింగ్ ఫ్లయిట్ మిస్ కావటంతో 9 గంటలు వేచి సాయంత్రం హైదరాబాద్ చేరి స్వంత వూరి స్వేచ్ఛావాయువులు పీల్చుకున్నారు. వాచ్‌మెన్ సహాయంతో ఫ్లాట్ శుభ్రం చేసుకుని కుదుటబడ్డారు. వంటకు కొంచెం టైమ్ తీసుకుని పాత పనిమనిషిని పట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఆమె ఇంటి పరిసరాల్లోకి ఇద్దరూ వెళ్లే ప్రయత్నం చేశారు. చివరికి ఆమె అడ్రెస్‌కు చేరు కున్నారు.

"భాగ్యం ఇక్కడేనా ఉండేది?"

"ఏమో తెలియదు సార్, కానీ ఆ గుడిసెలో చూడండి. ఎవరో ఉండాలి, పేరు మాత్రం తెలి యదు," అని చెప్పినతను ముందుకు వెళ్లిపోయాడు.

"ఎవరూ?" అని వినబడింది బలహీనస్వరంతో!

అప్పుడు గుడిసెలోకి అడుగుపెడుతూ, "భాగ్యమ్మా ఎలావున్నావు" అని అడిగారు రావుగారు. కృష్ణవేణి అనుసరించింది బెరుకుగా!

ప్రాణం కళ్లల్లోకి తెచ్చుకుని, "ఎవరు సారూ నాకోసం ఇంత దూరం వచ్చారు, నేను భాగ్యాన్నే... మీరు..."

"నేను కరుణాకర్‌రావును, ఇటుచూడు ఈమె కృష్ణవేణి."

అంతే ఆ మాటలు విని ఆపసోపాలు పడుతూ ప్రాణం ఉగ్గపట్టుకుని లేచి నిలబడి దండం పెడుతూ నిల్చోలేక కూలబడింది.

వేగంగా మంచం వేపు కదిలి దగ్గరకు మొహం పెట్టి, "నువ్వు భాగ్యానివేనా... ఏంటీ అవతారం... అయ్యో ఏమైంది నీకు," అని అడిగింది కృష్ణవేణి.

అతికష్టం మీద గుర్తుపట్టిన భాగ్యం, "ఏమో అమ్మా లేవలేను, కూర్చోలేను. ఒకటే మగత, నీరసం. కాళ్లూ చేతులు ఒకటే లాగుడు..." ఏకరవు పెడుతూ ఏడవసాగింది.

ఆమె భుజంమీద చెయ్యి వేసి ఏడవవద్దని అనునయించింది కృష్ణవేణి. కొద్దిగా తెరిపినపడ్డ భాగ్యాన్ని చూస్తూ, "మరి నీ పిల్లలు ఏరి? మీ ఆయన పనికిపోయాడా?" అని అడిగారు రావుగారు.

"పిల్లలకు యే గత్తరోచ్చిందోగాని సారూ రెన్నెళ్ల వారతో ఇద్దరూ పోయారు. ఆ మనాదే నా ముసలోణ్ణి మింగేసింది. నేను రాచ్చసినిగా నన్నేం తాకలేక పోయింది," అని వలవలా ఏడుస్తూనే వుంది.

భార్యాభర్తలిద్దరూ స్థాణువులయ్యారు. మాట పెగల్లేదు. అంతలో తెరుకున్న భాగ్యం, "అయ్యా మీరు కూర్చోడానికి బల్ల కూడా లేదు. మీరు ఎల్లి పోండి సారూ, అమ్మా నా బతుకింతే, నేను ఇట్టా పోవాల్సిందాన్నే. ఎప్పుడు యే పాపంజేసానో," అని అన్నది విరక్తిగా!

నెమ్మదిగా బయిటకు దారి చేసుకున్న రావు గారు వెంట వచ్చిన కృష్ణవేణి వంక ప్రశ్నార్థకంగా చూసారు. బ్లాంక్‌గా మొహం పెట్టింది. సాలోచనగా ఒక నిర్ణయానికొచ్చిన రావుగారు మొబైల్‌లో కొన్ని నెంబర్లు నొక్కి, "హలో నేను... బావున్నారా, ఆఁ నేను బావున్నాను... మీ సహాయం కావాలి నాకు. అదేనండి మొన్ననే అమెరికా నుండి వచ్చాను. భాగ్యమ్మ అని నాకు తెలిసినావిడ అనారోగ్యంతో బాధపడుతున్నది. ఫీజు నేను ఇచ్చుకుంటాను," అని అంటుండగానే డాక్టర్ పరాంకుశరావు నుండి పాజిటివ్ జవాబు రాగానే, "థాంక్స్ డాక్టర్ నేను లొకేషన్ షేర్ చేస్తాను," అని లొకేషన్ పంపాడు.

ఓ అరగంట తర్వాత వచ్చిన డాక్టర్ పేషెంట్‌ను చెక్ చేసి, "ఆమెను ఆసుపత్రిలో ఎడ్మిట్ చేసి వారం అబ్జర్వేషన్‌లో ఉంచి అన్నీ పరీక్షలు చేయిద్దాం. ఒంటరితనం, మనోవ్యాధిలో వుంది. పూర్తి విశ్రాంతి అవసరం. అంబులెన్సు పంపుతాను. మరి నేను బయలుదేరుతాను."

వెంటనే రావుగారు కొంత డబ్బు చేతిలో పెట్టి, "ఈ అయిదు వేలు ఉంచండి- ఫైనల్ బిల్ నేనే సెటిల్ చేస్తాను," అని డాక్టర్ భుజం తట్టాడు జంటిల్‌గా!

"అయ్యో తొందరముంది మిస్టర్ రావ్... భలే వారే లెట్ మీ స్టార్ట్ ట్రీట్మెంట్."

అలా భాగ్యమ్మకు వైద్యం ప్రారంభమైంది! ఆసుపత్రి వైద్యం పూర్తి కావొస్తున్న సమయంలో భాగ్యాన్ని యెక్కడ ఉంచాలనే ప్రశ్న మొదలయింది. భాగ్యమ్మ తన గుడిసెకే తిరిగి వెళ్తానని పట్టుబట్టినా రావుగారు, కృష్ణవేణిగారు వినలేదు. రెండో ఆలోచన లేకుండా వారింటికే తీసుకొచ్చారు భాగ్యాన్ని!

కొడుకు కిరణ్ ఫోన్ చేసి, "ఏంటీ నాన్నా మీ స్వదేశ ప్రయాణ విశేషాలు, నాకు అన్ని టార్గెట్స్ కుప్పలే, అంత బిజీ, అమ్మా నువ్వా అలవాటు



పడ్డారా, ఏమన్నా వింతలు జరిగాయా?'' అంటూ ప్రశ్నలు కురిపించాడు.

దానికి జవాబుగా నవ్వుతూ, "ఫ్రాంక్‌ఫర్ట్‌లో మా టికెట్స్ అప్ గ్రేడ్ అయి బిజినెస్ క్లాస్‌లో వొచ్చాం.''

"గ్రేట్ నాన్నా- సరే మన ఇల్లు ఎలా వుంది, ఏమన్నా రిపేర్లున్నాయా, అలాగే ఇంటిపన్ను కట్టాలనుకుంటా, భోజనం బయిటనుంచేనా, తినగలుగుతున్నారా- అన్నట్లు పనిమనిషి కుదిరిందా?''

"ఆ విషయానికే వస్తున్నా... ఇద్దరు మనుషులు అవసరం ఒకళ్లు వంట పనికి, ఇంటి పనికి. ఆఁ గుర్తుకు వచ్చింది. మనింట్లో పనిచేసిన భాగ్యం గుర్తుందా? ఆఁ ఆఁ ఆమె ఇల్లు వెతుక్కుంటూ వెళ్లాం. పెద్ద విషాదం రా.. పాపం.'' అన్ని వివరాలు చెప్పిచ "ఆసుపత్రిలో చేర్పించిన సంగతి చెప్పగానే అవతల కిరణ్ ఎలర్ట్ అయి, "నాన్నా జాగ్రత్త అనవసర బాధలు నెత్తినేసుకోవద్దు. ఏదైనా డబ్బు సహాయం కావాలంటే చెయ్యొచ్చు, మన దగ్గర పెట్టుకోవొద్దు- లేనిపోని లంపటాలు,'' అని అన్నాడు.

"పర్వాలేదురా... మనింటికే తీసుకొచ్చాం- ఇక్కడే వుంది,'' అన్నారు రావుగారు.

"ఏంటి నాన్న ఇది? మనింట్లోనా అసహ్యంగా, ఆస్ట్రాల్ ఓ పనిమనిషిని నెత్తిమీద పెట్టుకుంటామా- మీరు పెద్దవాళ్లయ్యారు, మీకే ఇతరుల సహాయం అవసరం. ఈ పరిస్థితిలో ఇంకో కొత్త సమస్య నెత్తికి చుట్టుకుంటారా- నాకు నచ్చలేదు. అమ్మ ఉందా? అమ్మతో నేను మాట్లాడాలి,'' అని విసురుగా అన్నాడు కిరణ్.

"అప్పా కిరణ్ నేను నీతో తర్వాత మాట్లాడతాను,'' అని అంటూ కట్ చేశారు రావుగారు.

అక్కడ కిరణ్‌ను వారిస్తూ శ్వేత, "కిరణ్ నీకెందుకంత ఆవేశం- దురుసుతనం మంచిదికాదు. నువ్వు మీ నాన్నగారితో అలాగేనా మాట్లాడేది. ఎదుటివారికి గౌరవం ఇచ్చి మాట్లాడాలి, అదీ నాన్నతో అణుకువతో మాట్లాడాలి'' అని అంటుండగా, "చెప్పొచ్చావులే చాలా గొప్పగా, వాళ్లని ఇండియా పంపినందుకే నేను మధన పడుతుంటే ఆయనగారు కొత్త కొత్త బరువులు ఎత్తుకుంటానంటున్నారు. ఇద్దరిలో ఎవరికైనా అనారోగ్యం చేస్తే, ఏమైనా ఇబ్బందులొస్తే మనం ఇక్కడ ఉండగలమా, వెళ్లగలమా- ఉద్యోగాలు చేయగలమా?'' తన బాధను వెలిబుచ్చాడు. అది అతని మనసులో గూడుకట్టిన దిగులు!

అతని ఆవేదనను అర్థం చేసుకున్న శ్వేత అనునయంగా అన్నది. "నిజమే నువ్వన్న మాట. నేను అర్థం చేసుకున్నాను కాని వారిని కంట్రోల్‌లో పెట్టాలనుకోవడం తప్పుకదా?! వారు నొచ్చుకుంటారేమో కదా!''

మౌనంగా వున్న కిరణ్, ఆలోచనలో పడి, "నిజమే... నువ్వన్నది కరక్టే... నేను అలా మాట్లాడకూడదు... సారీ చెబుతాను.''

శ్వేత నవ్వుతూ, "అదేమీవద్దు కాస్త గాప్ తీసుకో. ఆఁ తర్వాత మాట్లాడినప్పుడు కాస్త నెమ్మదిగా మాట్లాడు, వీలైతే కాస్త సపోర్ట్ చెయ్యి,'' అన్నది. ఆ మాటకు ఆమెవేపుకు రెండుడుగులు వేసిన కిరణ్ శ్వేతను దగ్గరకు తీసుకున్నాడు.

*

భాగ్యాన్ని ఒక సపరేట్ గదిలో ఉంచారు. ఆన్ లైన్‌లో బుక్ చేసిన మందులు రావుగారు కృష్ణవేణికి అందజేస్తే ఆమెగారు సమయానికి భాగ్యానికి మందులు ఇవ్వడం ఆహారం టైమ్ ప్రకారం ఇవ్వడం, ఇతర సేవలు చెయ్యడానికి రెడ్ క్రాస్ సంస్థ నుండి హెల్పర్‌ను పిలిపించి ఇతర అవసరాలకు సహాయకారిగా ఉండటానికి ఒక అమ్మాయిని తోడుగా ఉంచారు. వారం వ్యవధిలో డాక్టర్ టెస్ట్ చేసి మందులు మార్చి మెరుగైన వైద్యం ఇచ్చారు. రావుగారు చిన్న విషయాలతోసహా పరీక్షించి అందులో ఒక తృప్తిని పొందుతున్నారు. ఓ కునుకు తీసి కృష్ణవేణి గారు భాగ్యంతో అమెరికా విశేషాలు పంచుకోవడం అలవాటు అయింది.

పిల్లలు, భర్త గుర్తుకొచ్చినపుడు భాగ్యం విలపిస్తే కృష్ణవేణి ఓదార్పు మాటలు చెప్పి సాంత్వన కలిగించడంతో భాగ్యం త్వరలోనే కోలుకున్నది. ఈ జంటను చూసి, "బాబుగారూ నేను మీకు ఋణపడి

వున్నాను. ఎన్ని పుట్టుకలైనా తీర్చలేనిదిది. నేనెంటీ నా బతుకేంటి, నా స్థితి యేంటి? ఏదో పాచిపని చేసుకుని బతికే నన్ను ఇంతలా కడుపులో పెట్టుకుని చూసు కుంటున్నారంటే నేనెంత పుణ్యం చేసుకున్నానో! అసలు మీరు పరదేశం నుండి నాకోసమే వొచ్చారేమో ననిపిస్తుంది సారూ,'' అంటూ మాట్లాడితే,

''పిచ్చిదానా అలా మాట్లాడకూడదు-మన మంతా మనుషులం- కాకపోతే నాకు కాస్త ఆస్తి వున్నది, అవసరాలకు డబ్బు వున్నది, ఉద్యోగం చేసి సంపాదించాను. అంతమాత్రం చేత దేవుణ్ని అవుతానా... మనిషికి మనిషి ఆసరా అయినప్పుడే మానవత్వానికి అర్థం వున్నట్లు! ఒకమాట చెప్పు, రూపాయిలున్నంత మాత్రాన నేను వాటిని తినగలనా- లేదే... నీ విషయానికి వస్తే మాకు కిరణ్ పుట్టినప్పుడు, అమ్మకు ఆపరేషన్ అయిననప్పుడూ మాకెంత సేవ చేసావో గుర్తుందా! ఇంటిపనే కాకుండా అమ్మకు అన్ని రకాల సేవలు చేసావు. పురిట్లో ఆయా కంటె ఎక్కువగా తోడున్నావు, దగ్గరుండి మల మూత్రాలు తీసి కడిగి ఒంటిని శుభ్రం చేసి బాబుకు నీళ్లు పోసి ఎటువంటి అసహ్యాన్ని చూపకుండ జాగత్తలు తీసుకున్నావు, మేము మరచిపోతామా! ఇది ఇచ్చిపుచుకోవడం కాదు. మానవత్వాన్ని పెంచు కోవడం -పంచుకోవడం. అదే నిజమైన పరమార్థం...''

''ఏమో సారూ అంత పెద్దమాటలు నాకు రావయ్యా, చేతులెత్తి దండం తప్ప ఇంకేమి చేయలేని నిర్భాగ్యురాలిని,'' అని వేతలు పడింది భాగ్యం.

కృష్ణవేణి, ''ఇహ చాల్లే ఆపు. ఇప్పుడిప్పుడే కోలు కుంటున్నావు. మళ్లీ ఒంటిమీదకు తెచ్చుకోకు,'' అని మెత్తగా చివాట్లు పెట్టింది.

కిరణ్ కాల్ చేసాక, ''ఎలా వున్నారు? అన్నీ కుదురుకున్నాయా- మీరిద్దరూ హెల్దీగా ఉన్నారా?'' అని అడిగాడు.

''బాగున్నాం అంతా బాగుంది. మా గురించి బెంగవద్దు, ఇంటిపన్ను కట్టాం, కరెంట్ ఆన్‌లైన్‌లో కట్టేశాం, ఫ్లాట్ సౌకర్యంగానే వుంది. నామాట విన్నావుగా ఎలా అనిపిస్తున్నది నేను ఆరోగ్యంగానే ఉన్నట్లనిపిస్తున్నానా?'' అని తండ్రి కొడుకుని అడిగాడు.

''ఆహా... హుషారుగా వున్నావు నాన్నా,'' అన్న జవాబు విని, ''ఇదిగో అమ్మతో మాట్లాడు,'' అని రావుగారు కృష్ణవేణికి ఇచ్చారు.

ఆమెగారు ఇక్కడి విషయాలన్నీ వివరించింది భాగ్యం సంగతులతో సహా చెబుతూ 'నువ్వు పుట్టిన రోజుల్లో ఎంతో చేదోడుగా వుండే'దని, అలాగే, తనకు ఆపరేషన్ జరిగిన టైమ్‌లో ఇద్దరి పని ఒంటి చేత్తో చేసిన వివరాలు చెప్పి రావుగారూ తనూ భాగ్యానికి జరిగిన విషయంలో ఎంతో తల్లడిల్లిన సంగతి వివరించి, ''మళ్లీ తనను మనుషుల్లోకి తెచ్చి తన కాళ్ల మీద నిలబడేటట్లు చేయాలన్న సంకల్పం రావుగారికి వుందని, తను (కృష్ణవేణి) పూర్తిగా సపోర్ట్ చేస్తున్నానని చెప్పింది.

''జీవితంలో కృతజ్ఞత కంటే మనిషిని సాటి మనిషిలానే చూడాలని అవసరమైతే ఎంత దూర మైనా ఉపకారం చెయ్యాలని, ఎంతోమంది ఎన్నో సంస్థలు సహాయపడుతుంటే ఉడతాభక్తిగా ఒక పాలు మనం సహాయకారి కావాలని నాన్న అభిప్రాయం,'' అని అంటుంటే,

''అమ్మా ఈ విషయాలన్నీ నాకు తెలియవుగా! అలా చేశారు కాబట్టే ఇది ఇలా చెయ్యాలని కాదు కాని కృతజ్ఞతాభావం ఎలాగైనా బయటకొస్తుంది. ప్రత్యుపకారమనే అవకాశం అందరికీ కలగదేమో- ఇక్కడ సంభవమైంది- మన అదృష్టం!

''అమ్మా నాకు పూర్తిగా అర్థమైంది ఇంకేం చెప్పకు-నాన్నా మీరూ గొప్పవాళ్లమ్మా, మీరు నా తల్లితండ్రులైనందుకు గర్వపడుతున్నానమ్మా- ఏదో మా జనరేషన్ పోటీ రేసులో పడి ఆ సున్నితత్వాన్ని మరచి యాంత్రిక జీవులమైయ్యామమ్మా,'' అని అంటుంటే అటు వింటున్న తల్లి, ప్రక్కనే వున్న భార్య సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

రావుగారు ఒక మౌనిలా కుర్చీలో కూర్చుని వున్నారు యోగిలా!!

❊ ఎ. జగన్నాథశర్మ



# వలియకళ్లన్

రాజావారి కచేరీ హాలది! చేతులు మారింది. ఆఖరికి అయ్యరు చేతిలో పడ్డది. హోటలయింది. పేరుకి హోటలే గాని, పెద్ద లైబ్రరీ అది. తన చేతుల్లో పడ్డప్పుడు నాయుడుగారు దానిని లైబ్రరీ చేశారు. గోడల్లో బీరువాలు అమర్చి, వేలాది పుస్తకాలను నింపారందులో. సంస్కృతం, తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ఏ పుస్తకం కావాలంటే... ఆ పుస్తకం దొరికే దక్కడ. కవిత్వం, కథ, నాటకం, నవల, విమర్శ సహా అనేక అంశాలకు సంబంధించిన పుస్తకాలు కోకొల్లలుగా ఉండేవి. అగ్రహారంలోని పుస్తకప్రియులూ, సంస్కృతకాలేజీ విద్యార్థులూ, డిగ్రీ కాలేజీ విద్యార్థులూ అంతా అక్కడే కొలువుదీరేవారు. చదువరులకు పొద్దున ఉచితంగా టీ ఇచ్చేవారు నాయుడుగారు. సాయంత్రంవేళ గుప్పెడు వేరుసెనగ పప్పు సహా టీ ఇచ్చి, ఆనందింపజేసేవారు. చిన్నచిన్న సభలూ, సమావేశాలూ నిర్వహించేవారు.

చలం, విశ్వనాథ, శ్రీశ్రీ, తిలక్, ఆరుద్ర, సోమశేఖర్, దాశరథి, నారాయణరెడ్డి, కాళోజీ, పుట్టపర్తి నారాయణాచార్యులు, ద్వివేదుల విశాలాక్షి, రావిశాస్త్రి సహా అనేకమంది రచయితలూ, కవులూ సందర్శించారు ఆ లైబ్రరీని. నాయుడిగారి సత్కారాలు అందుకున్నారు.

నాయుడుగారు పోవడంతో లైబ్రరీ అయ్యరు చేతిలోపడ్డది.

హోటల్ నిర్వహిస్తున్నప్పుడు, లైబ్రరీ ఎవరిక్కా వాలి? పుస్తకాలు తీసి అయ్యరు పారేస్తాడనుకున్నా రంతా. కాని, అయ్యరు ఆ పనిచెయ్యలేదు. లైబ్రరీని లైబ్రరీగానే ఉంచి, హోటల్ నిర్వహించసాగాడు. టిఫిన్ చేస్తూ, కాఫీతాగుతూ నచ్చిన పుస్తకం చదువు కోవచ్చు కస్టమర్. అయితే పుస్తకానికి రూపాయి అద్దె చెల్లించాలి.

ఉదయం ఏడుగంటలకు తెరుచుకునేది హోటల్. రాత్రి తొమ్మిదిగంటలకు మూసుకునేది. పద్నాలుగుగంటలపాటు అవిరామంగా నడిచేది. ఈ పద్నాలుగు గంటలూ కళకళలాడిపోయేది హోటల్. పెద్దలూ, పిల్లలూ, అమ్మాయిలూ, అబ్బాయిలూ ఓ... రంజుగా ఉండేది.

అక్కడే నేను శ్రీపాదనూ, మల్లాదివారినీ, కృష్ణ శాస్త్రినీ, ఇంద్రగంటినీ చదివాను. చెకోవ్, మాపాసా, గోర్కీ కథలు కూడా అక్కడే చదువుకున్నాన్నేను. ఆ రోజుల్లోనే అయ్యరుగారి అమ్మాయితో పరిచయం అయింది.

ఓరోజు కౌంటర్లో కూర్చుని కొత్తగా కనిపించిందో అమ్మాయి. ఎవరని అడిగితే అయ్యరుగారమ్మాయి అన్నారెవరో. సెలవులకి వైజాగ్ నుంచి అగ్రహారం వచ్చిందన్నారు. పదహారూ, పద్దెనిమిదేళ్లు వుంటాయి. అందంగా బలే బావుంది అమ్మాయి. నవ్వితే పలు వరుస... ముత్యాలకోవే! మాట్లాడితే... గుండెల్లో వేయి వేణువులు మోగినట్లుండేది. తండ్రితో మలయాళం లోనూ, కస్టమర్లతో తెలుగులోనూ మాట్లాడేది. నాతో మాట్లాడినప్పుడు, మెళ్లో గొలుసుని, పళ్లమధ్య నొక్కిపెట్టి మరీ ప్రత్యేకంగా మాట్లాడేది.

చైతన్యస్రవంతి శైలిని ఏమేరకు ఉపయో గించాలో తెలియజెప్పిన నవల 'అల్పజీవి'. రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు రాశారు దానిని. అది చదివేందుకు నేను ఆత్రపడ్డాను. లిస్టులో ఉన్నదది. కావాలంటే... నెంబర్ చెబితే... తెచ్చి ఇచ్చింది అయ్యరుగార మ్మాయి. అద్దె రూపాయి చెల్లించమన్నది. నా దగ్గర డెబ్బయ్ అయిదు పైసలే ఉన్నది. ఆ చిల్లర కౌంటర్లో ఉంచాను. లెక్కపెట్టుకుని చూసిందమ్మాయి.

"ఇంకా పావలా ఎవరిస్తారు?" అడిగింది.

"పుస్తకం చిన్నదే కదండీ," అన్నాను.

"ఇంతకంటే చిన్నది శ్రీశ్రీ మహాప్రస్థానం. అలా అని అర్థరూపాయికి అద్దెకిస్తావాం?" అడిగింది.

నవ్వి, ఊరుకున్నాను.

"రేపు తెచ్చి ఇవ్వండి, వెళ్లండి," అన్నది. పుస్తకం తీసుకుని నేను వెళ్తుంటే మలయాళంలో అన్నదిలా.

"వలియకళ్లన్."

"అంటే?" అడిగాను.

"ఏం లేదు, ప్లీజ్," అన్నది 'వెళ్లండి' అన్నట్టుగా చేయి చూపించింది.

అల్పజీవి నవలకంటే మహాప్రస్థానం తక్కువ పేజీలదని ఆ అమ్మాయికి ఎలా తెలుసు? చదువు కున్నదా? మహాప్రస్థానాన్ని చదివిందంటే... తక్కువది కాదనుకున్నాను. మనసులోనే మెచ్చుకున్నానామెను.

అల్పజీవి చదువుతూ కూర్చున్నాను. కాసేపటికి కాఫీ వచ్చింది. నేను ఆర్డర్ చెయ్యలేదు. ఆ మాటే అన్నాను సర్వర్‌తో.

"అమ్మాయిగారిమ్మన్నారు." చెప్పాడు సర్వర్.

"థాంక్యూ," కేకేసి చెప్పాను అమ్మాయితో. సీరియస్‌గా చూసి ఊరుకున్నది.

పుస్తకాన్ని మూడుగంటల్లో చదివేశాను. తిరిగి చ్చేందుకు వెళ్లాను. అందజేశాను.

"నవలెలా ఉంది?" అడిగింది అమ్మాయి.

"బాగుంది," అన్నాను.

"అదికాదు కరెక్ట్ జవాబు. చాలా బాగుంది అనాలి."

"చాలా బాగుందయితే."

"అయితే ఎందుకొచ్చింది?" అన్నది అమ్మాయి. 'హుం' అన్నది. ముఖాన్ని చిట్లించుకున్నది.

వెను తిరిగాను. మళ్లీ మలయాళంలో అదే మాట వినవచ్చింది.

"వలియకళ్లన్."

రెండోసారి విన్న తర్వాత ఆ మాటకి అర్థం తెలుసుకోవాలనుకున్నాను. ఎవరిని అడగాలి? ఆ అమ్మాయిని అడిగితే చెప్పదు. అయ్యరుని అడిగే

ధైర్యంలేదు. పోనీ...మలయాళం తెలిసిన సర్వర్లు ఉన్నారా? అంటే లేరు.

ఒకరోజు శ్రీకాళహస్తీశ్వరశతకం చదవాలని పించింది. అడిగితే అద్దె రూపాయి ఇమ్మన్నది ఆ అమ్మాయి.

"దాని ఖరీదే రూపాయి," అన్నాను.

"రూపాయే! రూపాయి పెట్టి పుస్తకాన్ని కొన గలవుకాని, కోటానుకోట్ల విలువైన జ్ఞానాన్ని కొనలేవు. ఏ పుస్తకమైనా ఇక్కడ...ఇదిగో ఇక్కడ ఈ అయ్యరు గారి హోటల్‌లో చదివితేనే జ్ఞానం వస్తుంది," అని నవ్వింది. తెచ్చి శతకం ఇచ్చింది. తీసుకుని వెళ్లబో తుంటే...

"ఒక్క క్షణం." అన్నది. పుస్తకంలోని ఓ పద్యాన్ని చదివి వినిపించిందిలా.

*నిన్నున్నమ్మినరీతి నమ్మనొరులన్,*
*నీకన్న నాకన్న లే*
*రన్నల్దమ్ములు, తల్లిదండ్రులు గురుం*
*డాపత్సహాయండు, నా*
*యన్నా! యెన్నడు నన్ను సంసృతి*
*విషాదాంబోధి దాటించి య*
*చ్ఛిన్నానంద సుఖాబ్ధిదేల్చెదోకదే!*
*శ్రీకాళహస్తీశ్వర!*

"మంచిపద్యం," అన్నాను.

"దీని అర్థం తెలుసా?" అడిగింది అమ్మాయి. అడుగుతున్నప్పుడు ఆమె గొంతు వణకడం నేను గమనించాను.

"తెలుసు! దీని అర్థం ఏమిటంటే... పర మేశ్వరా! నేను నిన్ను నమ్మినట్టుగా వేరెవరినీ నమ్మ లేదు. నమ్మను కూడ. నీకంటే నాకు తల్లీ, తండ్రీ, అన్నా, తమ్ముడూ, గురువూ, మిత్రుడూ ఎవ్వరూ లేరు. నన్ను ఈ సంసార సముద్రం దాటించి, ఆనందం అనే సముద్రంలో ముంచి తేల్చు. నా కోర్కె తీర్చు."

"మరి తెలిసి కూడ తెలియనట్టు ఎందుకు ఊరుకుంటున్నావు?" అడిగింది. జాలిగా చూసింది.

"ఊరుకోడానికి అనేక కారణాలు ఉంటాయి. గొంతు మౌనంగా ఉన్నప్పుడు మనస్సు మాట్లాడు



తుంది. మనస్సు మౌనంగా ఉన్నప్పుడు హృదయం మాట్లాడుతుంది. హృదయం మౌనంగా ఉన్నప్పుడు అంతరాత్మను అనుభూతి చెందుతాం. ప్రయత్నించి చూడు! బాగుంటుంది. హాయిగా ఉంటుంది," అన్నాను. శతకాన్ని తీసుకుని వెళ్లిపోయాను అక్కణ్ణుంచి.

వెనుక నుంచి అదే మాట మళ్లీ వినవచ్చింది.

"వలియకళ్లన్."

గద్గదంగా ఉన్నది గొంతు.

ఓ వారం గడిచింది. సెలవులు అయిపోయి నట్టున్నాయి. అయ్యరుగారమ్మాయి వెళ్లిపోయింది. కౌంటర్లో కనిపించలేదామె. ఓనాడు ధైర్యంచేసి అయ్యరుగారినే అడిగానిలా.

"సార్! వలియకళ్లన్ అంటే మలమాళంలో అర్థం ఏమిటి?"

"పెద్దదొంగ," అని చెప్పి, నవ్వుతూ వెళ్లిపోయా రాయన.

నిలువరించేది ప్రేమకాదు. వెనక్కి లాగేది అంత కన్నా కాదు. ముందడుగు వేయించి, ఎదుటివ్యక్తిని ఉన్నతంగా నిలబెట్టేదే ప్రేమ. ఏదో పుస్తకంలో ఎక్కడో చదివాను నేను. అందుకే అయ్యరుగారి అమ్మాయికి అందకుండాపోయాను. ప్రేమను చంపుకున్నాను. ❁



జలపతి & శ్రీ అట్లూరి

# 50* నాటౌట్... అన్‌స్టాపబుల్ బాలయ్య...




*64 ఏళ్ల జీవితంలో 50 ఏళ్లు కెరీర్‌కే కేటాయించడం సాధ్యమా? అది నందమూరి బాలకృష్ణకు మాత్రమే సాధ్యమైంది. లోకం గురించి అప్పుడప్పుడే తెలుసు కుంటున్న వయసులో ముఖానికి రంగేసుకొని తీరికలేకుండా గడపడం అవసరమా? అది అవసరం కాదు, క్రమశిక్షణ అంటారు బాలకృష్ణ. స్వావలంబన తమ కుటుంబ సభ్యులకు పుట్టుకతో వచ్చిందని చెబుతారు. నటుడిగా 50 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్నారు నందమూరి బాలకృష్ణ. తండ్రి నందమూరి తారక రామారావు శతజయంతోత్సవాలు జరిగిన ఏడాదిలోనే, కొడుకు బాలకృష్ణ నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకొని గోల్డెన్ జూబ్లీ జరుపు కోవడం అరుదైన సందర్భం.*

### తాతమ్మ కల... బాలయ్య కల

అప్పుడు బాలకృష్ణ 9వ తరగతి చదువుతున్నారు. ఎప్పట్లానే పొద్దున్నే లేచి బడికి సిద్ధమౌతున్నారు. కానీ ఆరోజు భుజాన స్కూల్ బ్యాగ్ వేసుకోలేదు. తండ్రి ఆదేశం మేరకు బాలయ్యను హైదరాబాద్ నుంచి చెన్నై తీసుకెళ్లారు. ఎన్టీఆర్ దర్శకత్వంలో తాతమ్మ కల సినిమా తెరకెక్కుతోంది. ఆ సినిమాలో ఓ చిన్న పాత్రలో బాలకృష్ణను నటింపజేయాలని ఎన్టీఆర్ నిర్ణయం తీసుకున్నారు. అనుకున్నదే తడవుగా 24 గంటల్లో బాలకృష్ణ చెన్నై రావడం, ముఖానికి రంగేసుకోవడం చకచకా జరిగిపోయాయి. అలా తనకు సంబంధం లేకుండానే 14వ ఏట నటుడిగా మారారు బాలయ్య. ఓవైపు తండ్రి దర్శకత్వం, మరోవైపు దిగ్గజ నటి భానుమతితో సన్నివేశం. ఆరోజు తనకు ఇంకా గుర్తుందంటారు బాలయ్య. తన జీవితంలోని మధుర జ్ఞాపకాల్లో అది కూడా ఒకటని చెబుతుంటారు.

అప్పటికే బాలకృష్ణ మనసులో నటన పాతుకుపోయింది. చిన్నప్పట్నుంచి తండ్రి సినిమాలు చూస్తూ, ఆయన్ను అనుకరిస్తూ ఇంట్లో ఏకపాత్రాభినయం చేసి చూపించే బాలకృష్ణ, తన గమ్యాన్ని తానే నిర్దేశించుకున్నారు. తండ్రి అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నారు. తాతమ్మ కల పూర్తయిన వెంటనే రామ్ రహీమ్ అనే సినిమాలో అన్న హరికృష్ణతో కలిసి నటించారు. అలా చేసిన 2 సినిమాలకే పరిశ్రమలో మమేకమయ్యారు బాలయ్య. పొద్దున్న లేస్తే ఎప్పుడు సెట్స్ పైకి వెళ్దామా అనే ఆలోచనలో ఉండేవారు. అయితే తండ్రి ఎన్టీఆర్ మాత్రం బాలయ్య ఉత్సాహానికి ఎప్పటికప్పుడు కళ్లెం వేస్తే వచ్చేవారు. డిగ్రీ పూర్తి చేయాలని కండిషన్ పెట్టారు.

### ఇలా డిగ్రీ... అలా హీరోగా ఎంట్రీ...

దీంతో ఓవైపు చదువుకుంటూనే, మరోవైపు సినిమాల్లో నటిస్తూ వచ్చారు బాలకృష్ణ. సోలో హీరోగా ఎదగకముందే అన్నదమ్ముల అనుబంధం, దానవీర శూరకర్ణ, శ్రీమద్విరాట్ పర్వం, అక్బర్ సలీమ్ అనార్కలి లాంటి సినిమాలు చేశారు. సక్సెస్ అంటే ఎలా ఉంటుందో చూశారు.



మొత్తానికి డిగ్రీ పూర్తిచేశారు. తండ్రి నుంచి కూడా అనుమతి దొరికింది. నందమూరి బాలకృష్ణ సోలో హీరోగా రంగప్రవేశం. టాలీవుడ్‌కు ఓ స్టార్ దొరికారు. సోలో హీరోగా మారిన ఏడాదిలోనే మంగమ్మగారి మనవడు సినిమాతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్నారు బాలకృష్ణ. హైదరాబాద్‌లోని ఓ సెంటర్‌లో ఈ సినిమా ఏకంగా 565 రోజులాడి రికార్డు సృష్టించింది. ఆ ఏడాది నుంచి బాలయ్యకు సినిమానే ప్రాణమైంది. ఆయన సినిమాను ఎంత ప్రేమించారంటే, లీడ్‌గా ఎదిగిన ఏడాదిలోనే ఆయన ఏకధాటిగా 7 సినిమాలు చేశారు. అప్పట్నుంచి ఆయన సినీప్రయాణం ఆగలేదు.

సినీరంగంలోని 24 విభాగాలకు చెందిన వ్యక్తుల నుంచి కొత్త కొత్త విషయాలు నేర్చుకుంటూనే, నటుడిగా తననుతాను మలుచుకున్నారు బాలయ్య. 'ఎవరికాళ్ల మీద వాళ్లు నిలబడాలని, అనుభవాలతో పాఠాలు నేర్చుకోవా,'లనే తండ్రి సిద్ధాంతాన్ని తనయుడు బాలకృష్ణ కూడా అనుసరించారు. ప్రతి సినిమా తనకు ఓ పాఠం నేర్పిందంటారాయన.

### విలక్షణతకు మారు పేరు

తెలుగు చిత్రపరిశ్రమలో బాలయ్య పోషించినన్ని విలక్షణ పాత్రల్ని ఈ జనరేషన్‌లో ఏ హీరో పోషించలేదు. అప్పట్లో ఎన్టీఆర్, ఇప్పుడు బాలయ్య... అంతే. ప్రతి పాత్రను సవాల్‌గా తీసుకోవడం ఆయన నైజం. అదే ఆయన విలక్షణత కూడా. అందుకే కెరీర్‌లో ఏ హీరోకు సాధ్యం కానన్ని ద్విపాత్రాభినయాలు, త్రిపాత్రాభినయాలు చేశారు. ఇప్పటికీ బాలకృష్ణ సినిమా అంటే అందులో రెండు రకాల షేడ్స్ ఉన్న పాత్రలు లేదా ద్విపాత్రాభినయం ఉండాల్సిందే.

కెరీర్ ప్రారంభించిన తక్కువ కాలానికే 50 సినిమాల మైలురాయిని చేరుకున్నారాయన. తన 50వ చిత్రంగా నారి నారి నడుమ మురారి సినిమా చేసి అఖండ విజయాన్నందుకున్నారు. ఇక తన 75వ చిత్రంగా కృష్ణబాబు అనే సినిమాను, 100వ చిత్రంగా *గౌతమీపుత్ర శాతకర్ణి* సినిమాను చేశారు. ప్రస్తుతం ఆయన తన 109వ చిత్రాన్ని తెరకెక్కించే పనిలో ఉన్నారు. 110వ సినిమాను కూడా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఇటీవల ప్రకటించారు. అతి త్వరలో 150 సినిమాలు పూర్తిచేస్తానని కూడా ప్రకటించారు.

ఇన్ని సినిమాలు చేసినప్పటికీ ఇంకా బాలకృష్ణకు డ్రీమ్ రోల్స్ ఉన్నాయి. రామకృష్ణ పరమహంస, ఆది శంకరాచార్య పాత్రలు పోషించాలనేది ఆయన కల. అంతేకాదు, ఆదిత్య-*369* సినిమాకు సీక్వెల్ తీయాలని, దానికి తనే దర్శకత్వం వహించాలనేది కూడా ఆయన చిరకాల కోరిక. దీనికి సంబంధించి ఆయనే స్వయంగా ఓ కథ కూడా సిద్ధం చేసుకున్నారు. ఓవైపు వరుసగా సినిమాలు చేస్తూనే, మరోవైపు ఆయన నిత్యం దర్శకత్వం గురించి ఆలోచిస్తూనే ఉంటారు. గతంలో ఆయన స్వీయదర్శకత్వంలో నర్తనశాల సినిమా ప్రారంభించి, ఆదిలోనే ఆపేశారు. సౌందర్య అకాల మరణంతో ఆ సినిమా మళ్లీ సెట్స్ పైకి రాలేదంటారాయన.



### అన్‌స్టాపబుల్ బాలయ్య...

ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు ఓటీటీలో కూడా అడుగుపెట్టారు. అన్‌స్టాపబుల్ అనే కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ఇప్పటికే ఎంతో మంది సెలబ్రిటీల్ని ఆయన ఇంటర్వ్యూలు చేశారు. తనదైన శైలిలో ప్రశ్నలు అడుగుతూ, సరదా సరదా ఆటలు ఆడిస్తూ.. ఆ కార్యక్రమాన్ని రక్తి కట్టించారు.

అంతేకాదు, అవకాశం వస్తే బాలీవుడ్‌లో కూడా అడుగుపెడతానంటున్నారు. తన బాలీవుడ్ ఎంట్రీపై తాజాగా ఆయన ప్రకటన చేశారు. టాలీవుడ్ హీరోల్లో తనంత బాగా ఎవ్వరూ హిందీ మాట్లాడలేరని, మంచి కథ దొరికితే నేరుగా బాలీవుడ్‌లో ఓ సినిమా చేస్తానని ఆయన ప్రకటించారు. *భగవంత్ కేసరి* అనే సినిమాకు ఆయనే హిందీలో డబ్బింగ్ చెప్పడం విశేషం.

బాలకృష్ణకు ఇన్ని సినిమాలు, ఇన్నేళ్ల కెరీర్ ఎలా సాధ్యమైంది. దీనికి ఆయన నుంచి వచ్చే సమాధానం ఒక్కటే, అదే క్రమశిక్షణ-కృషి. ఏ రంగంలోనైనా క్రమశిక్షణతో ఉంటూ, శ్రమిస్తే ఫలితాలు వాటంతటఅవే వస్తాయనేది బాలకృష్ణ నమ్మకం. ఈ 50 ఏళ్ల కెరీర్‌లో తను నమ్మింది, చేసింది ఇదేనని ఆయన చెబుతుంటారు. ఈ క్రమంలో ఆయన ఏర్పరుచుకున్న జీవనశైలి కూడా చాలా విభిన్నంగా ఉంటుంది. ఉదయం 4 గంటలకే ఆయన లేస్తారు. లేచిన వెంటనే చుట్ట తాగడం ఆయనకు అలవాటు. ఆ తర్వాత యోగాసనాలు చేస్తారు. 5 గంటలకు సిద్ధమై, 3

గంటలపాటు పూజ చేస్తారు. ఆ వెంటనే సెట్స్ పైకి వెళ్లిపోతారు. ఇక రోజంతా అదే పని.

**కుటుంబం... రాజకీయం**

సినిమాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తారో, తన కుటుంబానికి కూడా అంతే ప్రాధాన్యతనిస్తారు బాలకృష్ణ. తన తండ్రి ఎన్టీఆర్ తనను ఎలా పెంచారో, పిల్లల్ని కూడా అలానే పెంచారు. వీలైనంత వరకు తన స్టార్‌డమ్‌కు దూరంగానే పిల్లల్ని ఉంచారు. బాలకృష్ణ కూతుళ్లు బ్రాహ్మణి, చిన్న కూతురు తేజశ్విని, కొడుకు మోక్షజ్ఞ. బ్రాహ్మణిని తన మేనల్లుడు నారా లోకేష్‌కు ఇచ్చి పెళ్లి చేశారు బాలయ్య. ప్రస్తుతం ఆమె హెరిటేజ్ బాధ్యతలు చూసుకుంటున్నారు. ఇక రెండో కూతురు తేజశ్వినిని గీతం యూనివర్సిటీ ప్రెసిడెంట్ భరత్‌కు ఇచ్చి పెళ్లి చేశారు. కొడుకు మోక్షజ్ఞను త్వరలోనే టాలీవుడ్‌కు హీరోగా పరిచయం చేయబోతున్నారు. అమెరికాలో బీబీఎం చదివిన మోక్షజ్ఞ, ప్రస్తుతం నటనలో శిక్షణ తీసుకుంటున్నాడు.

సినిమాల్లో రాణిస్తూనే, రాజకీయాల్లో కూడా తనదైన ముద్ర వేశారు బాలకృష్ణ. హిందూపురం నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. తన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఆయన ప్రతి సారి మంత్రి పదవిని తిరస్కరిస్తూ వస్తున్నారు. ఓవైపు ప్రజాసేవలో ఉంటూనే, మరోవైపు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పేద క్యాన్సర్ రోగులకు బసవతారకం హాస్పిటల్ అందిస్తున్న సేవల్ని లెక్కకట్టలేం. ఇప్పటికీ సినిమాలు, రాజకీయాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ.. క్యాన్సర్ హాస్పిటల్ వ్యవహారాల్ని దగ్గరుండి చూసుకుంటారు బాలకృష్ణ. ఏటా తన పుట్టినరోజును ఆ హాస్పిటల్‌లో జరుపుకోవడం బాలకృష్ణకు ఇష్టం. ఇలాంటి ఓ హాస్పిటల్‌ను ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించాలనేది ఆయన చిరకాల కోరిక.

**రికార్డులే కాదు... అవార్డులు కూడా...**

కెరీర్ ప్రారంభం నుంచి అవార్డులు అందుకుంటూనే ఉన్నారు బాలయ్య. ఒకానొక టైమ్‌లో



అవార్డులు అందుకోవడం బాలయ్యకు కామన్ అయిపోయింది. 1994లో భైరవద్వీపం చిత్రానికిగాను ఉత్తమ నటుడుగా ఫిలింఫేర్ అవార్డు అందుకున్న బాలయ్య... నరసింహనాయుడు, సింహా, లెజెండ్ సినిమాలకుగాను ఉత్తమ నటుడిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నంది అవార్డు అందుకున్నారు. లెజెండ్ సినిమాతో సైమా అవార్డు అందుకున్న ఈ నట సింహం.. కెరీర్‌లో మూడుసార్లు సంతోషం ఫిలిం అవార్డ్స్ అందుకున్నారు. ఇక భారతీయ సినిమాకు అందించిన ఉత్తమ సేవలకుగాను, ఐఫా నుంచి గోల్డెన్ లెగసీ అవార్డ్ అందుకున్నారు. ఇవి కేవలం కొన్ని మాత్రమే. అయితే ఈ అవార్డులకంటే తన అభిమానుల ప్రేమాభిమానాలే తనకు ముఖ్యమంటారు బాలయ్య.

ఇలా పరిశ్రమలో తనకంటూ ఓ సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్న బాలకృష్ణ చెంపదెబ్బలతో వివాదాస్పదమైన సందర్భాలూ ఉన్నాయి. అభిమానుల ప్రవర్తన శృతిమించినప్పుడు తను అలా రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని ఆయన సరదాగా చెబుతుంటారు. పైగా ఆయన చేతిలో చెంపదెబ్బలు తినడాన్ని గర్వంగా ఫీలవుతుంటారు బాలయ్య ఫ్యాన్స్. ఓవైపు ఇలాంటి చిన్న చిన్న వివాదాలున్నప్పటికీ... అశేష ప్రేక్షకుల ఆదరాభిమానాలతో, హిట్ సినిమాలతో దూసుకుపోతున్నారు నందమూరి బాలకృష్ణ. తెలుగు సినీ చరిత్రలో బాలయ్య ప్రస్థానం ఓ అధ్యాయం. ఇది ఎవరూ కాదనలేని సత్యం. అందుకే జనం జై బాలయ్య... జైజై బాలయ్య అంటూనే ఉంటారు. ❀


దీపావళి శుభాకాంక్షలు